



www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

FRIDAY 30TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 299 COST : 3\- KHAMMAM, TELANGANA

శుక్రవారం 30 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 299 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ప్రమాదంలో మేడిగడ్డ బ్యారేజీ
### కేంద్రం రెడ్ అలర్ట్



# సల్లంగ చూసేందుకు సమ్మక్క వచ్చె!

## చిలుకలగుట్ట నుంచి గద్దెలపైకి చేరుకున్న వనదేవత







**మేడారం, జనవరి 29 (అక్షరంన్యూస్):**
తన భక్తుల మీద వరములు చిలకరించేందుకు చిలుకలగుట్ట నుంచి కదిలివచ్చింది సమ్మక్క తల్లి! తనను నమ్ముకున్న భక్తులకు కష్టాల చీకట్లను తరమికొట్టి, వారిని సల్లంగ చూసేందుకు చల్లని పున్నమి వెన్నెల కాంతుల నడుమ మేడారం గద్దెపై ఆసీనురాలైంది. ఈ అపూర్వ ఘట్టాన్ని వీక్షించిన భక్త జనులు ఆనందపారవశ్యంతో 'జై సమ్మక్క.. జైజై సమ్మక్క' అంటూ జయజయధ్వానాలు చేశారు. ఇలా రెండోరోజైన గురువారం మేడారంలో అత్యంత కీలక ఘట్టం పూర్తవ్వడంతో మహాజాతర పతాకస్థాయికి చేరింది. డోలూ సన్నాయి వాయిద్యాలు, శివసత్తుల పూనకాల నడుమ సరిగ్గా రాత్రి 9:47 గంటలకు సమ్మక్క గద్దెపైకి చేరుకుంది. సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు బుధవారమే గద్దెలపైకి చేరుకున్నారు. సమ్మక్క రాకతో నలుగురు దేవతలు ప్రభుత్వం ఆధునికీకరించిన గద్దెలపై కొలువుదీరడంతో జాతర పరిపూర్ణతను సంతరించుకుంది. సమ్మక్కను గద్దెపైకి చేర్చే కార్యక్రమంలో గిరిజన పూజారులు తెల్లవారుజాము నుంచే నిమగ్నమయ్యారు. తెలతెలవారుతుండగానే మేడారంలోని సమ్మక్క గుడికి చేరుకొని ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. పేడతో చక్కగా అలికి.. తోరణాలు కట్టి.. ముగ్గులు వేశారు. అడవికి వెళ్లి వనాన్ని తీసుకొచ్చారు. ఉదయం 9 గంటలకు డప్పుచప్పుళ్ల మధ్య వనాన్ని తీసుకొస్తుండగా సమ్మక్క గుడి సమీపంలో బొడ్రాయి వద్ద మహిళలు నీళ్ల బిందెలతో ఎదురొచ్చి పూజారుల కాళ్లు కడిగారు. మంగళహారతులు పట్టారు. వనం తీసుకువచ్చే కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. మధ్యాహ్నం పూజారి సిద్దబోయిన మునేందర్ ఇంట్లో ఆడేరాలను (పసిడి కుండలు) సిద్ధం చేశారు. డోలు వాయిద్యాల మధ్య వాటిని సమ్మక్క గుడికి తరలించారు. గుడిలో తల్లికి సంబంధించిన మిగతా

## బాసర టూ భద్రాచలం..గోదావరి
# పరీవాహక గుడులన్నీ అభివృద్ధి

- మేడారం మాస్టర్ ప్లాన్ సిద్ధం
- జాతర భక్తులకు సకల సౌకర్యాలు
- కావాలని చేసే దుష్ప్రచారాన్ని నమ్మొద్దు
- రాష్ట్ర మంత్రులు పొంగులేటి, సీతక్క



## వరంగల్ విమానాశ్రయంపై ముందడుగు!

- మామునూరులో సేకరించిన భూ పత్రాలు కేంద్ర మంత్రి రామ్మోహన్‌కు అప్పగింత
- రూ.850 కోట్లతో నిర్మాణం.. రెండేళ్లలో పూర్తి చేస్తాం
- తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ: రామ్మోహన్
- హైదరాబాద్‌లో ముగిసిన'వింగ్స్ ఇండియా 2026' ప్రదర్శన



# గోల్డ్ రష్

- బంగారం, వెండి కొనుగోలుకు జనం పరుగు
- ధరలు మరింత పెరుగుతాయనే అంచనాలు
- షాపుల ముందు క్యూ కట్టి మరీ కొనుగోళ్లు
- నగల కంటే బిస్కెట్లు, బార్ల కొనుగోలుకే మొగ్గు
- పాత బంగారం తాకట్టు పెట్టి మరీ 'పెట్టుబడులు'
- రియల్ ఎస్టేట్ కోసం దాచిన సొమ్ములూ మళ్లింపు



'ఇప్పటికే ఆలస్యం చేశాం! ఇప్పటికైనా కొనకపోతే నష్టపోతాం! మంచి తరుణం... మించిన దొరకదు! కొంత బంగారం, ఇంకొంత వెండీ కొనేద్దాం!'.... ఇదీ ఇప్పుడు మార్కెట్ ట్రెండ్! సామాన్య, మధ్య తరగతిని పక్కనపెడితే... ఎప్పటికప్పుడు 'పెట్టుబడి సాధనాల'పై కన్నేసి ఉంచే వారంతా బంగారం వెంట పడుతున్నారు. ఎంతగా అంటే... దుకాణాల ముందు క్యూల్లో నిలబడి, రెండుమూడు గంటలు వెయిట్ చేసేంత! ఇంట్లో అప్పటికే ఉన్న పాతబంగారాన్ని బ్యాంకులో కుదువ పెట్టి, ఆ డబ్బుతో కొత్తగా బంగారం కొనేంత! బులియన్ మార్కెట్‌లో 'సెకండ్ బాంబే'గా పేరుపొందిన కడప జిల్లా ప్రొద్దుటూరులో, తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మరిన్ని నగరాల్లో ఇప్పుడు ఇదే ట్రెండ్ నడుస్తోంది. రెండు మూడు నెలలుగా బంగారు, వెండి ధరలు పరుగులు తీస్తున్నాయి. 'ఇంతకంటే పెరగదు' అనుకున్న ప్రతిరోజూ మరింత పైకి ఎగబాకుతున్నాయి. దీంతో... 'అప్పుడే కొని ఉంటే బాగుండేది' అని అనుకునేవాళ్ల సంఖ్య

# ప్రమాదంలో మేడిగడ్డ బ్యారేజీ కేంద్రం రెడ్ అలర్ట్

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అత్యంత కీలకమైన మేడిగడ్డ (లక్ష్మీ) బ్యారేజీ మనుగడ ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఈ బ్యారేజీ తీవ్రమైన నిర్మాణ లోపాలతో ప్రమాదకర స్థితిలో ఉందని కేంద్ర జల్ శక్తి శాఖ లోక్‌సభ వేదికగా స్పష్టం చేసింది. డ్యామ్ సేఫ్టీ చట్టం నిబంధనల ప్రకారం, అత్యంత ప్రమాదకరమైన స్థితిలో ఉన్న నిర్మాణాలను ఉంచే 'కేటగిరీ–1' జాబితాలో మేడిగడ్డను చేర్చడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. దేశంలోని ఉత్తరప్రదేశ్ (ఖజూరి), జార్ఖండ్ (బొకారో) వంటి రాష్ట్రాల్లోని అత్యంత బలహీనమైన ఆనకట్టల సరసన మేడిగడ్డ చేరడం, ఈ ప్రాజెక్టు నిర్మాణ నాణ్యతపై జరుగుతున్న ఆందోళనలను నిజం చేస్తోంది.

ాబజూవతీంశీఅఖ: కేవలం 28 నిమిషాల్లోనే హైదరాబాద్ టు వైజాగ్?

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (చీఊూా) ఇచ్చిన సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం పేర్కొంది. బ్యారేజీ పునాదులు కుంగిపోవడం, పియర్లు పగుళ్లు ఇవ్వడం వంటి తీవ్రమైన సాంకేతిక లోపాలను తక్షణమే సరిదిద్దకపోతే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేవలం తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా, బ్యారేజీ మన్నిక (ఐబతీఖఎఅశ్రీఱఎ) పెరిగేలా శాశ్వత ప్రాతిపదికన పటిష్ఠ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన ఆదేశాలు అందాయి. భారీ వర్షాలు లేదా వరదలు వచ్చే లోపే ఈ లోపాలను సరిదిద్దడం ఇప్పుడు ఇంజనీరింగ్ విభాగం ముందున్న అతిపెద్ద సవాలుగా మారింది.

ఈ పరిణామం అటు రాజకీయంగా, ఇటు ఆర్థికంగా తెలంగాణపై తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. వేల కోట్ల ప్రజా ధనంతో నిర్మించిన ప్రాజెక్టు, ప్రారంభించిన కొద్ది కాలానికే 'ప్రమాదకర' కేటగిరీలోకి వెళ్లడంపై భక్తులలోనూ, రైతాంగంలోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. కేంద్రం ఈ విషయాన్ని పార్లమెంటులో అధికారికంగా ప్రకటించడంతో, ప్రాజెక్టు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మరియు పునర్నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్లు పెరిగాయి. తెలంగాణ సాగునీటి రంగంలో గుండెకాయ లాంటి ఈ ప్రాజెక్టును కాపాడుకోవడం ఇప్పుడు అనివార్యంగా మారింది.

# వరంగల్ విమానాశ్రయంపై ముందడుగు!

హైదరాబాద్ సిటీ, జనవరి 29 ఓరుగల్లు ప్రజల దశాబ్దాల కల మామునూరు విమానాశ్రయం సాకారం దిశగా కీలక ముందడుగు పడింది. విమానాశ్రయం కోసం సేకరించిన భూములను రాష్ట్ర ప్రభుత్వం భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ (ఏఏఐ)కి అప్పగించింది. రాజధాని హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో జరుగుతున్న 'వింగ్స్ ఇండియా' కార్యక్రమంలో గురువారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడుకు ఈ భూముల పత్రాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అందజేశారు. రూ.850 కోట్లతో మామునూరు విమానాశ్రయం రన్‌వే, ఆధునిక టెర్మినల్ భవనాల నిర్మాణం చేపట్టామని.. రెండేళ్లలో పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని రామ్మోహన్‌నాయుడు ఈ సందర్భంగా చెప్పారు. 2014లో దేశంలో 74 విమానాశ్రయాలు మాత్రమే ఉంటే.. ఇప్పుడు 164కి చేరాయని, త్వరలో వీటిని 300కు పెంచడమే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంత కట్టుబడి ఉంటానో, తెలంగాణ అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు అంతే శ్రద్ధ చూపిస్తానని చెప్పారు.

అభివృద్ధికి రెండో రాజధాని వరంగల్: మంత్రులు

మామునూరు విమానాశ్రయం ఏర్పాటుతో వరంగల్ రాష్ట్రంలో రెండో రాజధానిగా అవతరించనుందని ఉప ము ఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. రైతుల సహకారంతో పారదర్శకంగా భూసేకరణ పూర్తి చేశామని తెలిపారు. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని.. భవిష్యత్తులో ఆదిలాబాద్, కొత్తగూడెం విమానాశ్రయాలనూ ఏర్పాటు చేస్తామని చెప్పారు. సీఎం రేవంత్ సంకల్పంతో విమానాశ్రయ భూసేకరణ సాధ్యమైందని.. విమానాశ్రయం పూర్తయ్యాక ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని వరంగల్ ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి తెలిపారు. చారిత్రక ఓరుగల్లు ప్రజల కలను కాంగ్రెస్ ప్రభు త్వం సాకారం చేస్తోందని మంత్రి కొండా సురేఖ అన్నారు.

విమానయాన రంగానికి ఆకాశమే హద్దు

దేశంలో విమానయాన రంగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలను ఇస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు చెప్పారు. ఆకాశమే హద్దుగా ఎదిగేందుకు అవకాశాలు ఉన్నాయని, ఈ రంగంలోని వ్యాపారవేత్తలు, స్టార్టప్ నిపుణులు, కంపెనీలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 'వింగ్ ఇండియా–2026' ప్రదర్శన ముగింపు కార్యక్రమంలో రామ్మోహన్‌నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర మంత్రి సమక్షంలో దేశ, విదేశాలకు చెందిన విమానయాన కంపెనీలు పలు ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. అనంతరం దేశంలో ఉత్తమ విమానాశ్రయంగా ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు, ఉత్తమ విమానయాన సంస్థగా ఎయిరిండియా, సర్వీస్ ప్రొవైడర్స్ కేటగిరీలో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్, విమానయాన ఉత్పత్తుల కేటగిరీలో హిందుస్థాన్ ఏరోనాటిక్స్‌కు, ఏవియేషన్ రంగంలో అద్భుత ప్రోత్సాహకాలు ఇస్తున్న తెలంగాణకు, ఏవియేషన్ రంగం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళుతున్న ఏపీకి అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. విమాన విడిభాగాలు, ఉత్పత్తుల ఎగుమతుల్లోనూ దేశీయ కంపెనీ లు సత్తా చాటాలన్నారు. భారత విమానయాన రంగానికి భవిష్యత్తులో 30వేల మందికిపైగా పైలట్ల అవసరం ఉందన్నారు. డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. విమానయాన రంగం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 2047నాటికి తెలంగాణను ప్రముఖ ఏరో స్పేస్ హబ్‌గా మార్చే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని తెలిపారు.

# సల్లంగ చూసేందుకు సమ్మక్క వచ్చె!

పూజా సామగ్రిని శుద్ధి చేశారు. పూజల అనంతరం మేకలు, కోళ్లను బలిచ్చారు. అనంతరం సాయంత్రం ఐదింటికి ప్రధాన పూజారి అయిన కొక్కెర కృష్ణయ్య, మరో ఆరుగురు పూజారులు మాల్యాల సత్యం, సిద్దబోయిన మునీందర్, సిద్దబోయిన బొక్కన్న, కొమ్ము స్వామి, కొమ్ము జనార్దన్.. చిలుకల గుట్టకు బయలుదేరారు.గుట్టపైకి కొంత దూరం వెళ్లాక ప్రధాన పూజారి మిగతా వారు ఆగిపోగా.. కృష్ణయ్య ఒక్కరే గుట్ట పైభాగాన తల్లి స్థావరం వద్దకు వెళ్లారు. అక్కడ సుమారు రెండు, మూడు గంటల పాటు ఆయన రహస్య పూజలు నిర్వహించారు. ఆ తర్వాత తల్లి రూపమైన కుంకుమ భరిణను తీసుకొని బయలుదేరారు. మార్గమధ్యలో వేచివున్న మిగతా పూజారులతో కలిసి కిందకు బయలుదేరారు. మంత్రులు సీతక్క, పొంగులేటి, అడ్లూరి లక్ష్మణ్, ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్‌తో పాటు వేలసంఖ్యలో భక్తులు ఎదురుచూస్తుండగా భరిణ రూపంలో ఉన్న సమక్కతో పూజారులు వచ్చారు. సమ్మక్కతల్లి రాకను పురస్కరించుకొని, ఆ తల్లికి గౌరవ సూచకంగా ములుగు ఎస్పీ సుధీర్ ఏకే 47తో గాల్లోకి నాలుగు రౌండ్లు పేల్చి వందనం సమర్పించారు. అనంతరం చిలుకల గుట్ట ప్రధాన ద్వారం వద్ద మరోదఫా మూడు రౌండ్లు గాల్లోకి పేల్చి తల్లి వస్తున్నట్టుగా భక్తులకు సంకేతాలు పంపారు. సమ్మక్కను పూజారులు మార్గమధ్యలో మేడారంలోని ఆమె గుడికి తీసుకువెళ్లారు. అక్కడ ఆదివాసీ సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత సమ్మక్కను అక్కడి నుంచి తరలివస్తుండగా తల్లిని దర్శించుకునేందుకు దారి పొడవునా వేలాది మంది భక్తులు బారులు తీరి నిల్చున్నారు. పూజారులతో పాటు గద్దెల వరకు వెంటనడిచారు. సమ్మక్క రాక సందర్భంగా శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. తల్లి నామస్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. పూజారులు తల్లిని గద్దెపై ప్రతిష్ఠించే సమయంలో భక్తుల దర్శనాలను కొద్దిసేపు నిలిపివేశారు. కరెంట్ సరఫరాను కూడా బంద్ చేశారు. సమ్మక్కను గద్దెపై నిలిపిన తర్వాత పది నిముషాల పాటు రహస్య పూజలు నిర్వహించి వెనుదిరిగిన తర్వాత తల్లి దర్శనానికి అనుమతిచ్చారు.

# గోల్డ్ రష్



గణనీయంగా పెరిగింది. గత పది రోజుల్లో 10 గ్రాముల బంగారం ధర రూ.32 వేలకుపైగా పెరిగింది. కిలో వెండి ధర రూ.96 వేలకుపైగా పెరిగింది. తులం బంగారం రూ.2.50 లక్షలు, కిలో వెండి రూ.5 లక్షలు దాటుతుందనే ఊహాగానాలు కొనసాగుతున్నాయి. దీంతో... ఈ ట్రెండ్‌ను ఇప్పుడైనా 'క్యాష్' చేసుకుందాం అనే 'గోల్డ్ రష్' విపరీతంగా పెరిగింది. చేతిలో డబ్బు లేకుంటే ఇంట్లో ఉన్న నగలను బ్యాంకుల్లో తనఖా పెట్టి వచ్చిన డబ్బుతో బంగారం, వెండి కొనేస్తున్నారు. మూడు వారాలుగా బ్యాంకుల్లో గోల్డ్ లోన్స్ సంఖ్య పెరిగాయని ప్రభుత్వ బ్యాంకు ఉద్యోగి ఒకరు చెప్పారు. ప్రొద్దుటూరులో గురువారం పలు బ్యాంకు శాఖలు భారీ స్థాయిలో 'గోల్డ్ లోన్'లు మంజూరు చేశాయి. ఒక వ్యక్తి బంగారు నగలు తనఖాపెట్టి లోన్ ఇవ్వాలని బ్యాంకుకు వెళ్లగా... 'ఈరోజు ఇప్పటికే రూ.2 కోట్లు గోల్డ్‌లోన్లు ఇచ్చేశాం. ఇక నగదు లేదు' అని పంపించేశారు. మరో బ్యాంకు శాఖలోనూ ఇదే అనుభవం ఎదురైంది. బంగారం తనఖా పెట్టి 'అగ్రికల్చర్ లోన్' తీసుకున్న ఒక వ్యక్తి... 'పాత లోన్ రెన్యువల్ చేస్తాను. అదే బంగారానికి అదనంగా వచ్చే డబ్బును అప్పుగా ఇవ్వండి' అని అడిగితే, 'నో క్యాష్' అని బ్యాంకు సిబ్బంది చెప్పారు.

ఇదే 'రియల్'...

గతంలో రియల్ రంగంలో పెట్టుబడి పెట్టే వారు కూడా ప్రస్తుతం బంగారం, వెండివైపు మారిపోయారు. హైదరాబాద్ నగరంలోని చెంగిచెర్లలో ఇళ్లు నిర్మించి విక్రయించే ఓ బిల్డర్.. ఇటీవల పావు కిలో బంగారం, ఐదు కిలోల వెండి కొనుగోలు చేశాడు. "ఇల్లు కట్టి ఏడాదికో, ఏడాదిన్నరకో అమ్మితే రూ.10– 15 లక్షలు మిగిలితే ఎక్కువ. బంగారం, వెండితో రోజుల్లోనే అంత లాభం వస్తోంది" అనేది ఆయన వాదన. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే రియల్ ఎస్టేట్‌లో స్తబ్ధత నెలకొంది. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి కోసం దాచుకున్న నగదునూ బంగారు, వెండి కొనుగోలుకు వాడే వారి సంఖ్య పెరిగింది.



ప్రొద్దుటూరులో గురువారం పది గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1.85,500. అయితే... గురువారం ఈ ధరకు గోల్డ్ బిస్కెట్ దొర లేదు. ధర మరింత పెరుగుతుందనే 'బలమైన నమ్మకం'తో గురువారం రాత్రి తులం బంగారం రూ.2 లక్షల నుంచి 2.10 లక్షలు ఇచ్చి 'బుకింగ్' చేసుకున్నట్లు తెలిసింది.

## బాసర టూ భద్రాచలం..గోదావరి

# పరీవాహక గుడులన్నీ అభివృద్ధి

మేడారం, జనవరి 29 :

బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి నదీ పరీవాహక ప్రాంతంలోని రాష్ట్రంలోని ఆలయాలన్నీ అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివ్ష?సరెడ్డి చెప్పారు. రూ.250 కోట్ల నిధులతో వాటి అభివృద్ధికి మేడారంలోనే జరిగిన క్యాబినెట్ సమావేశం తీర్మానించిందన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కతో కలిసి మేడారం గద్దెల ప్రాంగణంలోని మీడియా పాయింట్ వద్ద మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. కుంభమేళాను తలపించేలా మేడారానికి భక్తులు పోటెత్తుతున్నారన్నారు. జాతరకొచ్చే భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లన్నీ చేశామని, కావాలని చేసే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని చెప్పారు. ఇప్పటికే సుమారు 80 లక్షల మేర వచ్చినట్లుగా అధికారులు నిర్ధారించారని తెలిపారు. మేడారం జాతరకు కేంద్రం అంతంత మాత్రంగా మాత్రమే నిధులు కేటాయించిందని ఆయన ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్వయంగా రూ.3.26 కోట్ల నిధులను కేంద్రం కేటాయించిందని చెప్పారని, జాతరకు జాతీయ హోదా కల్పించాలంటే ఆయన స్పందించలేదని పొంగులేటి వెల్లడించారు. కాగా, మేడారం జాతర మాస్టర్‌ప్లాన్ సిద్ధమైందని, త్వరలోనే శాశ్వత నిర్మాణాలు చేపడుతామన్నారు. ఇందు కోసం ఇప్పటికే 29 ఎకరాల భూమిని సేకరించగా, మరో 42 ఎకరాలు సేకరిస్తామని పొంగులేటి తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధికి కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, ఏకో పార్కుతోపాటు శాశ్వత ప్రాతిపదికన టాయిలెట్లు, మరుగుదొడ్లను నిర్మిస్తామన్నారు. రామప్ప నుంచి లక్నవరం.. లక్నవరం నుంచి జంపన్న వాగులోకి నీటిని మళ్లిస్తామన్న మంత్రి పొంగులేటి.. 365 రోజులు జంపన్న వాగులో నీళ్లు ఉండేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ సీఎం రేవంత్ అప్పగించిన బాధ్యతను మంత్రి సీనన్న సమర్థవంతంగా నిర్వర్తించారని కొనియాడారు. రోడ్లను వెడల్పు చేయడంతో జాతర పరిసర ప్రాంతాలు విశాలంగా మారాయని, దీంతో ఇబ్బందుల్లేకుండా అమ్మవార్లను భక్తులు దర్శించుకుంటున్నారని చెప్పారు.

# అడవి బిడ్డల ఆత్మగౌరవ పండుగ మేడారం

### -- నేడు వన దేవతల నిండు జాతర



ఆదివాసీ అస్థిత్వం మేడారం జాతర. వారి పోరాటానికి చిహ్నం. అది జాతర మాత్రమే కాదు. ఆదివాసీల ఆత్మ గౌరవానికి ప్రతీక, గిరిజనుల స్వయంపాలనకు దిక్సూచి అయిన మేడారం జాతర ప్రతీ రెండేళ్ల కొకసారి జరుగుతుంది. అమ్మతల్లుల జాతరలో ఆదివాసీలే కాదు, సకల జనులు భక్తి పారవశ్యంలో మునిగి తేలుతారు. జాతర నాలుగు రోజులు.సత్తెం గల సమ్మక్క సారలమ్మలకు మొక్కులు చెల్లిస్తూ సంప్రదాయ వంటకాలను నైవేద్యంగా పెడుతూ... మరో లోకాన్ని సృష్టిస్తారు. ఇటువంటి జనజాతరకు ఎప్పటి నుంచో జాతీయ హటరీదా కల్పించాలని భక్తులూ, రాష్ట్రప్రభుత్వం ఎన్నో రోజుల నుంచి కోరుతున్నది. ఆ కల ఇంకా నెరవేరనేలేదు.

అస్థిత్వ సంస్కృతి వెలిసింది...!

ములుగు జిల్లా మేడారంలో 'సమ్మక్క– సారలమ్మ' జాతర జరుగుతుంది. ఈ గిరిజన జాతర నేడు కుల, మత, ప్రాంత భేదం లేని సకలజనుల జాతరగా మారింది. రెండేళ్లకొకసారి జరిగే జాతరను గత ప్రభుత్వం ఆదాయ వనరుగా భావించింది తప్ప.. గిరిజనులకు లాభం చేకూర్చే సంగతి పట్టించుకోవడంలేదు. నేడిది వందేళ్ల చరిత్రకు సుస్థిరతను సంతరించుకుంది. ఆదివాసీలకు మతాచారాలు లేవు. విగ్రహారాధన లేదు. కానీ కోటిన్నర మంది భక్తులు సులభంగా దర్శించుకునేలా . నేటి ప్రజా ప్రభుత్వం రూ. 251 కోట్లు కేటాయించి వనదేవతల గద్దెల పునద్దరణ పనులు పూర్తి చేసి ఆధునీకరించింది. ఆదివాసీ సాంస్కృతిక మూలాలైన కోయ గిరిజనుల గొట్టు గోత్రాలు, వారు ఆరాధించే పవిత్ర జంతువులు, పక్షులు, ఇతర చిహ్నాలు కలిపి 7000 చిత్రాలను రాతి స్తంబాలపై చెక్కించారు. పూర్తి ఆదివాసీ సంస్కృతి ప్రతిభింబించేలా రాజకీయ నాయకులు, గిరిజనేతరులు, అధికారుల జోక్యం తగ్గింది. పూజాకార్యక్రమాలు ఆదివాసీ సంస్కృతిలో నిర్వహించేలా దేవాదాయ, ధర్మాదాయశాఖ జోక్యం తగ్గించి కోయ జాతి వడ్డెలకు ప్రాధాన్యత ఏర్పడింది.ప్రాంగణంలో పసుపు, కుంకుమ, అడవి పూల అలంకరణ, పారేటాకుల భోజనం, ప్రసాదంగా బెల్లం (బంగారం) ఇప్పుడిప్పుడే దర్శనమిస్తున్నాయి. ఎండోమెంట్ ఆధ్వర్యంలో ఆదివాసీ సంస్కృతిలో జాతర నిర్వహించడం తొలిసారి. సమ్మక్క సారక్కలకు రాజకీయ నాయకులు, వీఐపీలు, అధికారులు చిలుకలగుట్ట, ఆలయంలోకి దర్శనం కోసం గిరిజన వడ్డె (పూజారి)ల అభ్యంతరాలను పట్టించు కోకుండా పాదరక్షలతో ప్రవేశించిన గతానుభవాలను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్త పడుతున్నారు. సమ్మక్క ఆగమన సమయంలో తూతకొమ్ము శబ్దంతో పాటు తుపాకీ శబ్దం కూడా లాంఛనంగా పాటించనున్నారు.

గిరిజన సంక్షేమం కాపాడాలి...!

జాతర నిర్వహణలో భాగంగా గిరిజన సంస్కృతి, పరిరక్షణ కోసం ఏర్పాటైన 'ట్రస్టుబోర్డ్ కమిటీ' లో ఛైర్మన్, ముగ్గురు డైరెక్టర్లు మినహా మిగిలిన వారంతా గిరిజనేతరులే ఉండటం ఆక్షేపణీయం. జాతర ఆదాయ వనరు కావడంతో గిరిజనేతరుల వలసలు పెరిగి స్థానిక నాయకుల ప్రమేయంతో 1/70 చట్టానికి విరుద్ధంగా భూములు కొనుగోలు చేసి, కొందరు భవనాలు నిర్మించారు. జాతర జరిగే ఏడాదికి ఆదివాసులు నష్టపోతున్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి. జాతర నిర్వహణ పర్యవేక్షణకు ఆదివాసీ అధికారులకు బాధ్యత అప్పగించాలి. మేడారంతో పాటుగా మిగిలిన వనదేవతల స్వస్థలాలైన ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బయ్యక్కపేట, కన్నెపల్లి, కొండాయి, పూనుగొండ్ల గ్రామాల్లో శాశ్వత అభివృద్ధికి పనులు చేపట్టాలి. 14 మంది వడ్డెల కుటుంబాలకు ఇచ్చే 1/3 వంతు వాటాధనాన్ని పెంచాలి. మిగిలిన జాతర ఆదాయాన్ని ఆదివాసీల సంప్రదాయిక వారసత్వాలను గౌరవించి స్థానిక ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి కేటాయించాలి. 1995 లో రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన ఈ జాతరకు ఒకరోజు సెలవు (కాంపెన్సేటరీ హాలిడే)గా కాకుండా కనీసం రెండు రోజులైనా సాధారణ సెలవు ప్రకటించాలి.


వనదేవతల భిన్న కథనాలను సవరించి ప్రభుత్వమే ఆదివాసీ మేధావుల ఆధ్వర్యంలో రణ క్షేత్రం మేడారం డాక్యుమెంటరీ చిత్రం నిర్మించాలి. ఎందుకంటే – నిజానికి సమ్మక్క, సారక్కలు...ధీర వనితలు, ధిక్కార శూరులు, పోరాట శక్తులు. మహిమాన్విత శక్తులతో వారిని కేవలం దేవతలు అంటున్నారు. దైవత్వానికి పరిమితం చేస్తున్నారు. న్యూజిలాండ్ ఆదివాసీ మావోరీలు మేడారంలో చేసిన ఉగ్రరూప నృత్యం వనదేవతల పరాక్రమ శక్తికి ప్రతిరూపం. పరాధీనతపై విల్లంబులు ఎత్తిన పరాక్రమ శూరులు. కాబట్టి నవీనీకరణలో, చరిత్రలో వారి పోరాట శక్తి రూపాలు కూడా ప్రదర్శించాలి. అప్పుడే ఆదివాసీల శక్తి యుక్తులు లోకానికి తెలుస్తాయి.



# ప్రజాసేవకై ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా: మున్సిపల్ ఎన్నికల బరిలో గుర్రం శ్రావణి

ప్రజలకు నేరుగా సేవలందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నట్లు బెల్లంపల్లికి చెందిన గుర్రం శ్రావణి గౌడ్ ప్రకటించారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖలో హాజీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దొనబండ వెల్‌నెస్ సెంటర్‌లో ఎంఎల్‌హెచ్‌పీ (కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్)గా పనిచేస్తున్న ఆమె తన ఉద్యోగానికి రాజీనామా చేసి బెల్లంపల్లి మున్సిపాలిటీ 11వ వార్డు నుంచి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. గురువారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె ఈ విషయాన్ని ప్రకటించారు.

ఈ సందర్భంగా శ్రావణి గౌడ్ మాట్లాడుతూ బెల్లంపల్లిలోనే పుట్టి పెరిగిన తాను, స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉన్నానని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అనంతరం ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజాక్షేమం కోసం పోరాడినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. సామాజిక అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే సంకల్పంతో 'తెల్ల కోటు'ను వదిలి ప్రజల కోసం పనిచేసే మున్సిపల్ కార్మికురాలిగా 'కాకీ చొక్కా' ధరించడానికి కూడా సిద్ధమని ఆమె వ్యాఖ్యానించారు. తన సోదరుడు గుర్రం రాజేష్ గౌడ్ గత కొన్నేళ్లుగా బెల్లంపల్లిలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలే తనను రాజకీయాల్లోకి రావడానికి ప్రేరేపించాయని తెలిపారు. అధికార వ్యామోహం తమకు లేదని, కేవలం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని శ్రావణి గౌడ్ స్పష్టం చేశారు. ఒక బీసీ వర్గానికి చెందిన మహిళగా, విద్యావంతురాలిగా 11వ వార్డు ప్రజలతో పాటు బెల్లంపల్లి పట్టణ ప్రజల ఆశీర్వాదాలు తనకు లభిస్తాయని ధీమా వ్యక్తం చేస్తూ, ఉద్యోగానికి రాజీనామా చేసి



ప్రజాసేవ కోసం ముందుకు వచ్చిన తనను ప్రజలు ఆశీర్వదించాలని ఆమె కోరారు


# వంద శాతం పిల్లల పఠనా సామర్థ్యం పెంచాలి.

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ క్లాసులు నిర్వహించాలి..**

**ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై భక్తరామదాసు కళాక్షేత్రంలో విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్..**







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29 (అక్షరం న్యూస్)**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం ఇంగ్లీష్ పఠనా సామర్థ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో రూపొందించిన ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

గురువారం స్థానిక శ్రీ భక్తరామదాసు కళాక్షేత్రం లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి విద్యాశాఖ అధికారులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు లతో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల్లో స్కూల్స్ వారిగా విద్యార్థుల పఠనా సామర్థ్యం ఫలితాలపై సమీక్షిస్తూ, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యశాఖ అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రతి రోజు గంట సమయం ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు.

ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు గంట సేపు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చేస్తూ, ప్రతి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సూచించారు.

ఈసిఆర్ ప్రారంభించిన మొదటి వారం నుండి విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, ఇది పిల్లలకు జీవిత కాలం ఉపయోగపడే సామర్థ్యాన్ని మనం అందిస్తున్నామని తెలిపారు.

రెండవ దశ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలులో పదాలు చదివే సామర్థ్యం ఉన్న పిల్లలు వ్యాఖ్యలు చదివేలా, అక్షరాలను చదివే పిల్లలు పదాలు చదివేలా సామర్థ్య పెంపుకు కృషి చేస్తూ మంచి ఫలితాలను అందిస్తున్న ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. రాబోయే నెల రోజుల వ్యవధిలో 75 శాతం విద్యార్థులకు వ్యాఖ్యలు చదివే సామర్థ్యం రావాలని కలెక్టర్ అన్నారు.

ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ప్రతి ఆంగ్ల అక్షరం ఎటువంటి సౌండ్ చేస్తుంది అనేది విద్యార్థులకు తెలిసేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలని అన్నారు. ప్రతిరోజు టీచర్ ఆక్టివిటీ, స్టూడెంట్ ఆక్టివిటీ, ఒక స్టోరీ చెబుతూ పిల్లలను ఇంట్రాక్ట్ చేస్తూ మెటీరియల్ లో పిల్లలకు నేర్పే పదాలను ఉపయోగిస్తూ పదాలు నేర్పిన తర్వాత మెల్లగా పిల్లలతో ఆ స్టోరీలు చదివించాలని అన్నారు. పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయంలో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియజేయాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది సాధన చేసే విధంగా
పిల్లలకు ఫోనోటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. జిల్లాలో ఉత్తమ టీచర్స్ ఉన్నారని, కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని, విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు.

ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం అందిస్తే జీవితాంతం ఉపయోగపడుతుందని, కార్యక్రమ పర్యవేక్షణకు ఒక యాప్ లో యూ.డి.ఐ.ఎస్. తో అనుసంధానం చేయడం వల్ల ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ అక్షరాలు, పదాలు, వ్యాఖ్యలు ఏ స్థాయిలో ఉన్నయో అప్ డేట్ చేయాలని అన్నారు.

ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పాఠశాల హాజరు శాతం పెంచాలని, పూర్తి హాజరు శాతంతో విద్యార్ధుల విద్యా ప్రమాణాలు పెరుగుతాయని అన్నారు.
ఉపాధ్యాయుల హాజరు అధికారులు పర్యవేక్షణ చేయాలని, అనుమతి లేని గైర్హాజరును ఉపేక్షించేది లేదని కలెక్టర్ అన్నారు. వంద శాతం పాఠశాలల అసెస్మెంట్ పూర్తి చేయాలన్నారు. ప్రత్యేక అధికారులు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు.

ఫిబ్రవరి నెల చాలా కీలకమని కలెక్టర్ అన్నారు. లక్ష్య సాధనకు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు చొరవ చూపాలన్నారు. వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎఫ్ఎల్ఎం అమలుపై దృష్టి పెట్టాలన్నారు. ఎఫ్ఎల్ఎస్ సర్వే పూర్తి చేయాలన్నారు. 3వ తరగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మీరు చేసే కృషితో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు




పొందుతారన్నారు.

సమావేశ అనంతరం ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు మంచి ప్రతిభ కనబరిచిన ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా అధికారులను కలెక్టర్ సన్మానించారు.

ఈ సమావేశంలో జడ్పీ సీఇవో దీక్షారైనా, జిల్లా విధ్యాధికారి చైతన్య జైనీ, విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, ఆర్ఎంఓ ప్రభాకర్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న వెంగన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణ





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29 /తల్లాడ (అక్షరం న్యూస్)**

సమ్మక్క సారలమ్మను ఖమ్మం జిల్లా తల్లాడ మండలం వెంగన్నపేట సర్పంచ్ బోడ మౌనిక బాలకృష్ణ దర్శించుకున్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో వెంగన్న పేట సర్పంచ్ బోడ మౌనిక ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భర్త బాలకృష్ణ తన మిత్రబృందంతో మేడారంలోని సమ్మక్క సారలమ్మ లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని
ప్రజలు పాడిపంటలు సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ తల్లులను ప్రార్థించానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీన్ రాజేష్ వెంకటేష్ నాగేశ్వరరావు కేశవ్ నరసింహ గ్రామ పెద్దలు తదితరులు దర్శించుకున్నారు.

## మేడారం మహాజాతర సందర్బంగా, నేడు ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు....

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 29:**



మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర సందర్భంగా ఈ నెల 30వ తేదీ(శుక్రవారం)జనగామ జిల్లాలోని అన్ని ప్రభుత్వ,ప్రభుత్వేతర విద్యా సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించినట్లు తెలిపిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్ తెలిపారు.ఈ స్థానిక సెలవుకు బదులుగా ఫిబ్రవరి 14వ తేదీ(2వ శనివారం)ను పనిదినంగా పరిగణించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.సంబంధిత శాఖల అధికారులు, విద్యా సంస్థల యాజమాన్యాలు ఈ విషయాన్ని గమనించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ఏడో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన...పణితి సైదులు




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29/ వైరా (అక్షరం న్యూస్)**

ఏడో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కౌన్సిలర్ గా పణితీ సైదులు ఎంపీడీవో కార్యాలయంలో రిటర్నింగ్ .అధికారులకు నామినేషన్ పత్రాలు సమర్పించారు.ఈ ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటు మధుగారు. సరిపూడి కోటేశ్వరరావు . చెరుకూరి శ్రీను . పాస్టర్ పౌల్ .. పనితి వెంకటేశ్వర్లు. షేక్ జానీ. అల్లు బుజ్జి బాబు కాశీమల్ల జ్యోతి బాసు ధారా వెంకన్న సాల్మన్ కాంద్ర శ్రీను షేక్ అక్బర్ ధార స్వామి దాసు పనితగిరి.పనితీ లక్ష్మయ్య దుబాయ్ మీరగారు.ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో నామినేషన్ల ప్రక్రియ పరిశీలన.

**జగిత్యాల /మెట్‌పల్లి /జనవరి 29/అక్షరం న్యూస్:**

మెట్ పల్లి మున్సిపాలిటీలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మరియు మున్సిపల్ ప్రత్యేక అధికారి బి. రాజా గౌడ్ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ల స్వీకరణ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ండవ రోజు కావడంతో నామినేషన్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని తెలిపారు. చివరి రోజు నామినేషన్లకు భారీగా తాకిడి ఉండే అవకాశం ఉందని పేర్కొన్న ఆయన, దానికి అనుగుణంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. చివరి రోజు నామినేషన్ల ప్రక్రియలో భాగంగా, ఐదు గంటల లోపు నామినేషన్ సెంటర్‌లో ప్రవేశించిన వారికి నామినేషన్ దాఖలు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. మోహన్, డీఈ నాగేశ్వరరావు, టీపీఓ రాజేంద్రప్రసాద్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గోదావరిఖనిలో సమ్మక్క--సారక్క మహా జాతరకు విశేష స్పందన









## అమ్మవారి దర్శనం పొందిన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ దంపతులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి, జనవరి 29: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం గోదావరిఖనిలో నిర్వహించిన సమ్మక్క--సారక్క మహా జాతర భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగుతోంది. ఈ పవిత్ర జాతరకు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆయన సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సమ్మక్క--సారక్క మహా జాతరలో ఎమ్మెల్యే దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొనడం స్థానికుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ ప్రాంగణంలో అమ్మవార్లను దర్శించుకుని, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, సమ్మక్క--సారక్క జాతర కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా, గిరిజనుల ఆత్మగౌరవానికి, త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం మన సంస్కృతి గొప్పతనాన్ని చాటుతుందని అన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సామరస్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతర సందర్భంగా గోదావరిఖని ప్రాంతమంతా భక్తి శ్రద్ధలతో మార్మోగింది. అమ్మవార్ల నామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

సమ్మక్క--సారక్క మహా జాతర సందర్భంగా ఏర్పాట్లను స్థానిక అధికారులు పకడ్బందీగా నిర్వహించగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించారు. ఎమ్మెల్యే దంపతుల పాల్గొనడం జాతరకు మరింత ప్రాధాన్యతను తీసుకువచ్చిందని భక్తులు అభిప్రాయపడ్డారు.

## ముళ్ళ ప్రసాద్‌కు మాజీ ఎంపీ నామ పరామర్శ..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 2 (అక్షరం న్యూస్)** బలపాల వాస్తవ్యులు ముళ్ళ ప్రసాద్ భార్య విజయలక్ష్మి బుధవారం అర్ధరాత్రి అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ, నామ నాగేశ్వరరావు, ముళ్ళ ప్రసాద్ కు ఫోన్ చేసి పరామర్శించారు. విజయలక్ష్మి అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన నామ, ఈ కష్ట సమయంలో ముళ్ళ ప్రసాద్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. ప్రస్తుతం ముళ్ళ ప్రసాద్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఖమ్మం నగరంలో నివాసం ఉంటున్నారు. బాల్యంలో బలపాల గ్రామంలో ప్రసాద్, నామ ఒకే పాఠశాలలో చదువుకున్నారు.

## మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదుల కోసం 9381082501 నంబర్‌ను సంప్రదించాలి : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 29/అక్షరం న్యూస్ -**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు--2026ను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన మీడియా సెల్ సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, ఎంసిఎంసి అంశాలు, ఇతర ఎన్నికల ఫిర్యాదులపై ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్ 9381082501ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

ఈ కంట్రోల్ రూమ్‌లో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉండి, అందిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్‌లో నమోదు చేసి, సంబంధిత అధికారుల ద్వారా తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, నిబంధనల మేరకు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

# వరంగల్ విమానాశ్రయం ఏర్పాటుకు లైన్ క్లియర్...

### విమానాశ్రయ అభివృద్ధి కోసం భూమిని అప్పగించిన తెలంగాణ ప్రభుత్వం.

### కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ని బేగంపేటలో కలిసిన మంత్రులు.



**హైదరాబాద్ / జనవరి 29 / అక్షరం న్యూస్ -**

గురువారం హైదరాబాద్ బేగంపేటలో నిర్వహించిన వరంగల్ విమానాశ్రయ అభివృద్ధి కోసం భూమిని అప్పగించే కార్యక్రమంలో కేంద్ర విమానయాన శాఖమంత్రి రామ్మోహన్ నాయుడు ని కలిసి భూమిని అప్పగించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ, శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్, పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కే ఆర్ నాగరాజు శాసనసభ్యులు, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ఒకే ఒక్క ఎయిర్‌పోర్ట్ ఉంది అని అందుకే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా మూడు ఎయిర్‌పోర్ట్ లను ఏర్పాటు చేయాలని సంకల్పించడం జరిగింది అని కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా మన తెలుగు రాష్ట్రానికి చెందిన రామ్మోహన్ నాయుడు కావడం ఎంతో గర్వకారణం అని మంత్రి పొంగులేటి అన్నారు.

ముఖ్యంగా వరంగల్ ప్రజల చిరకాల కోరికైన ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్నారు అని

ఇద్దరు శాసనసభ్యులు అక్కడ రైతులందరిని ఒప్పించి పూర్తి సహకారంతో ఎయిర్ పోర్ట్ భూములను ఇప్పించడం జరిగింది అని ఇప్పటికైనా ఆ కోరికను నెరవేర్చుతున్నందుకు కేంద్ర మంత్రి కి రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ, శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్, పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కే ఆర్ నాగరాజు శాసనసభ్యులు. వీలైనంత తొందరలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా శంకుస్థాపన చేయించాలని కోరడం జరిగింది.

అదేవిధంగా రాష్ట్రంలో ఇంకా కొత్తగూడెం, ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్టుల రిక్వైర్మెంట్ అంశం పెండింగ్ లో ఉంది అని కేంద్రం నుంచి అనుమతులు త్వరగా వచ్చేలా మంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలని మంత్రి పొంగులేటి కోరడం జరిగింది. అనుమతులు వచ్చిన తర్వాత వాటికి అవసరమైన భూములను అప్పగించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలపడం జరిగింది.

# డిస్ట్రిక్ట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 1592 కేజీల నిషేధిత గంజాయి దహనం

### 7 కోట్ల 96 లక్షల రూపాయల విలువ చేసే నిషేధిత గంజాయిన దహనం





**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 29**

జిల్లాలోని 08 పోలీస్ స్టేషన్లలో నమోదైన 13 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 1592 కేజిల నిషేధిత గంజాయిని బుధవారం మరియు గురువారం రెండు రోజుల పాటు తల్లాడ మండలం గోపాలపేట లోని బయో డిస్పోజల్ ప్లాంట్ పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది.దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారుగా 7 కోట్ల 96 లక్షల రూపాయలు ఉంటుంది.జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనలతో సభ్యులైన పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కోర్టు వారి అనుమతి తీసుకుని ఈ నిషేధిత గంజాయిని ఈ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేయడం జరిగింది. ఎన్ డిపిఎస్ యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందని ఎస్పీ తెలియజేశారు. కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారని,ఈ విధంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## హుజూరాబాద్ లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్..

**- మున్సిపల్ పోరులో ఆధిక్యం దిశగా కాంగ్రెస్..**

**- బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి పలువురి చేరిక.**

**కరీంనగర్ / హుజూరాబాద్ / జనవరి 29/అక్షరం న్యూస్ -**

మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతున్నా కొద్ది కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరుగుతుంది.మున్సిపల్ పోరులో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. దాంట్లో భాగంగా హుజురాబాద్ పట్టణానికి చెందిన జున్నోజు భాస్కర్, లవన్, శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రణవ్ అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ప్రజలకు దగ్గరయిందనీ, సంక్షేమాన్ని,అభివృద్ధిని కాంక్షించే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతుగా నిలుస్తారని అన్నారు. పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని మున్సిపాలిటీలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గూడూరి రాజేశ్వరి-స్వామి రెడ్డి, సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్పీ: రాజేష్ చంద్ర

కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ జనవరి 29/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నిక లనేపథ్యంలో జిల్లాఎస్పీరాజేష్ చంద్ర గురు వారం ఎల్లారెడ్డి మున్సిపల్ నామినేషన్ కేం ద్రాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లను భద్ర తా చర్యలను పరిశీలించారు ఈ సందర్భం గా విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి ఎన్నిక ల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అ మలు చేయాలనిఅభ్యర్థులకు ప్రజలకు ఎ లాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా నామినేషన్ ప్రక్రియనిర్వహించేందుకు అవ సరమైన చర్యలు తీసుకోవాలని సంబంధి తఅధికారులనుఆదేశించారుఅనంతరంఎల్లారెడ్డి డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి రాబోయే మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు ఎ ల్లారెడ్డి పట్టణంలోశాంతిభద్రతలనిర్వహణ బందోబస్తు చర్యలు తదితర అంశాలపై అ ధికారులతో విస్తృతంగాచర్చించారు ఎన్నిక లు ప్రశాంతంగా పారదర్శకంగానిర్వహించే లా అన్ని చర్యలు చేపట్టాలనిఆదేశించారు

ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఎస్పీ యస్ శ్రీనివాసరావుఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి రాజారెడ్డి ఎల్లారెడ్డి ఎస్‌హెచ్ఓ మహేష్ ఎ స్ఐ 2 సుబ్రమణ్యచారి మున్సిపల్ కమిష నర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు



# సజావుగా సాగుతున్న నామినేషన్ల ప్రక్రియ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి జనవరి– 29 అక్షరం న్యూస్;

పురపాలక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జిల్లాలో సజావుగా కొనసాగుతుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముబారక్ నగర్, సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 60 డివిజన్ లకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కోసం రామగుండంలో 8 కేంద్రాలను ఏర్పాటు చేశామని, పురపాలక ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ



సజావుగా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనవరి 30 వరకు నామినేషన్లను స్వీకరిస్తామని, జనవరి 31న నామినేషన్ల పరిశీలన పూర్తి చేసి సరిగ్గా నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. నామినేషన్ తిరస్కరించిన అభ్యర్థులు ఫిబ్రవరి 1న సాయంత్రం 5 గంటల వరకు అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని, సదరు అప్పీల్స్ ను ఫిబ్రవరి 2న పరిష్కరిస్తామని, ఫిబ్రవరి 3 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 3 సాయంత్రం పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో కేసీఆర్‌కు సిట్ నోటీసులు

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర ఖండన

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 29 అక్షరం న్యూస్;

ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) గారికి సిట్ నోటీసులు జారీ చేయడాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆయన మండిపడ్డారు. ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ రావుకు సిట్ నోటీసులు ఇచ్చి విచారణ చేపట్టిన ప్రభుత్వం, తాజాగా కేసీఆర్ గారికీ నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన రాజకీయ చర్యగా ఆయన అభివర్ణించారు. "నిప్పు లాంటి కేసీఆర్ గారి మీద తప్పుడు ఆరోపణలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఇందిరమ్మ పాలన పేరుతో రేవంత్ రెడ్డి కేసీఆర్ కుటుంబంపై రివెంజ్ పాలిటిక్స్ నడుపుతున్నారు" అని కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. రోజుకో డ్రామాతో, రోజుకో అంశాన్ని తెరపైకి



తీసుకొస్తూ (ప్రజలను మభ్యపెట్టే డైవర్షన్ రాజకీయాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఏకంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడం ద్వారా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికే నోటీసులు ఇచ్చినట్టేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రికి సిట్ నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని విమర్శించారు. వ్యక్తిగత కక్షతో కేసీఆర్ గారి మీద, ఆయన కుటుంబ సభ్యుల మీద ఏదో ఒక కేసు మోపుతూ, జైలుకు పంపాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు చేపడుతున్నారని అన్నారు. సింగరేణి టెండర్లలో అవకతవకలు జరిగాయని బీఆర్ఎస్ పార్టీ ఆధారాలతో సహా ప్రశ్నిస్తే, వాటిపై సిట్ విచారణ చేయకుండా, బీఆర్ఎస్ నాయకులకే నోటీసులు ఇవ్వడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుంటే, దాన్ని దారి మళ్లించేందుకే ఫోన్ ట్యాపింగ్ కేసును తెరపైకి తెచ్చారని, ప్రజలంతా ఈ వ్యవహారాన్ని గమనిస్తున్నారని తెలిపారు. పరిపాలన విధివిధానాలు తెలియని వారు పాలకులుగా ఉండటం రాష్ట్ర దురదృష్టమని, నియంతృత్వ పోకడలకు ప్రజలే తగిన సమయంలో అడ్డుకట్ట వేస్తారని కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు క్లిష్ట శస్త్రచికిత్సలు విజయవంతం



పెద్దపల్లి ప్రతినిధి జనవరి 29 అక్షరం న్యూస్;

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు మరోసారి తమ నైపుణ్యాన్ని చాటారు. పట్టణానికి చెందిన ఇద్దరు మహిళలకు క్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించి వారి ప్రాణాలను కాపాడారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన 46 ఏళ్ల మహిళ గర్భసంచిలో అధిక పరిమాణంలో గడ్డలు ఏర్పడి తీవ్ర ఇబ్బందులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ గారు ఆమెను పరిశీలించి తక్షణమే శస్త్రచికిత్స అవసరమని నిర్ణయించారు. వెంటనే అత్యవసర ఆపరేషన్ నిర్వహించి గర్భసంచిని మరియు అందులో ఉన్న గడ్డలను పూర్తిగా తొలగించారు. ఈ శస్త్రచికిత్సలో డాక్టర్ అనసూయతో పాటు డాక్టర్ రవళిక, డాక్టర్ కృష్ణవేణి పాల్గొన్నారు. అదేవిధంగా పెద్దపల్లి పట్టణానికి చెందిన 23 ఏళ్ల యువతి గత రెండు సంవత్సరాలుగా కుడివైపు కడుపునొప్పితో బాధపడుతోంది. పరీక్షలు నిర్వహించగా ఆమె గాల్ బ్లాడర్ నెక్‌లో 13.5 మిల్లీమీటర్ల రాయి (స్టోన్) ఉన్నట్లు గుర్తించారు. మూడు నెలల క్రితమే ఆమెకు సిజేరియన్ జరగడంతో పాటు మూడు నెలల బిడ్డ ఉండటంతో చికిత్స విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ విషయాన్ని పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి ఈర్ల స్వరూప సురేందర్ గారు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి ఆధ్వర్యంలో అత్యాధునిక పద్ధతిలో లాప్రోస్కోపిక్ కొలీసిస్టెక్టమీ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రాము, డాక్టర్ స్వాతి పాల్గొన్నారు. ఈ రెండు క్లిష్ట శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న నవజాత శిశు సంరక్షణ కేంద్రం సేవలు, 2డీ ఎకో సేవలు, ఆధునిక లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరాలజీ సేవలు, రూట్ కెనాల్ చికిత్సలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సేవల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనప్పటికీ ప్రజలు నేరుగా ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను సంప్రదించవచ్చని డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పెద్దపల్లి మున్సిపల్ 24వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా కొట్టె స్వరూప సదానందం నామినేషన్



పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 29 అక్షరం న్యూస్;

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 24వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా కొట్టె స్వరూప సదానందం గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, పెద్దపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ఆశీర్వాదాలతో తాను కాంగ్రెస్ పార్టీ తరపున 24వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అలాగే 24వ వార్డు కౌన్సిలర్‌గా తనను భారీ మెజార్టీతో గెలిపించి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు గిఫ్టుగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో కొట్టె స్వరూప సదానందంను 24వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా నియమించడం జరిగిందని తెలిపారు. 24వ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తమ అమూల్యమైన ఓటు వేసి కొట్టె స్వరూప సదానందంను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

రంగాపూర్ సర్పంచ్ గంటా రమేష్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మాజీ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ఆశీర్వాదాలతో నామినేషన్ వేసిన కొట్టె స్వరూప సదానందంను 24వ వార్డు ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజకీయంగా ఎదుర్కోలేకనే కక్షపూరిత కేసులు.. కేసీఆర్‌కు సిట్ నోటీసులపై కేటీఆర్ సేన ఫైర్



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి – 29(అక్షరం న్యూస్ )

సిట్ పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు జారీ చేయడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమేనని.. రాజకీయం గా ఎదుర్కోలేకనే ఇలాంటి కక్షపూరిత కేసులు, విచారణలు పెడుతున్నారని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ ఖండించారు. రాష్ట్రంలో కొనసాగుతుంది ప్రజాపాలన కాదని ప్రజా వ్యతిరేక పాలనని ప్రతీకార పాలనని ఎద్దేవ చేశారు. ఎన్నికలవేళ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయలేక పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, తమ వైఫల్యాలను దాచి పెట్టేందుకు అనవసరమైన కాలయాపన డ్రామా లకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపిందన్నారు, మున్సిపల్ ఎన్నికల వేల కావాలనే ఈ నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ దురుద్దేశాము స్పష్టంగా చూపిస్తుందన్నారు ఇలాంటి రాజకీయ డ్రామాలతో ప్రజలను మోసం చేయడం ఇక సాగదని, తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు

## శ్రీ రుక్మిణి వేణుగోపాలస్వామి వార్షికోత్సవానికి కేటీఆర్‌కు ఆహ్వానం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి –29(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం బంధనకల్ గ్రామం లోని శ్రీ వాసుదేవాశ్రమం,శ్రీ శృంగేరి శంకర మఠం శాఖ ఆధ్వర్యంలోఈ నెల 30వ తారీఖు నుండి ఫిబ్రవరి 1వ తేది వరకు జరిగే శ్రీ రుక్మిణి వేణు గోపాల స్వామి వారి వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావాలని గురువారం ఆహ్వాన పత్రికను బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కింగ్ కేటీఆర్ కు బంధానకల్ సర్పంచ్ చిగురు నరేష్ అందజేశారు. కేటీఆర్ సానుకూలంగా స్పందించి నట్లు సర్పంచ్ తెలిపారు

## బీజేపీకి ఓటు వేసి అభివృద్ధికి తోడ్పడండి

- 17వ వార్డ్ బిజెపి అభ్యర్థిగా 2వ నామినేషన్ వేసిన జెట్టి రాజు

పెద్దపల్లి టౌన్ జనవరి 29 అక్షరం న్యూస్



రాబోయే మున్సిపల్ ఎలక్షన్లలో బిజెపికి ఓటు వేసి అభివృద్ధికి తోడ్పాలాలని దేశానికైనా రాష్ట్రానికైనా శ్రీరామరక్షగా బిజెపి పని చేస్తుంది అని అన్నారు జెట్టి రాజు. పెద్దపల్లి పట్టణ 17 వ వార్డ్ అభ్యర్థిగా మున్సిపల్ కార్యాలయంలో గురువారం రోజున 2 వ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా జెట్టి రాజు మాట్లాడుతూ. దేశ అభివృద్ధిలో రాష్ట్ర మున్సిపల్ పట్టణ గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి అంటే బీజేపీ ఇచ్చే నిధులతోనే జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లిలొని 17 వ వార్డ్ లో బీజేపీ కి ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, స్వామి, నక్క శ్రీనివాస్, భూతగడ్డ రాజు, కందుల నాగరాజు, వార్డ్ ప్రజలు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సజావుగా సాగుతున్న నామినేషన్ల ప్రక్రియ.....

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



పురపాలక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జిల్లాలో సజావుగా కొనసాగుతుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముబారక్ నగర్, సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు .జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 60 డివిజన్లకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కోసం



రామగుండంలో 8 కేంద్రాలను ఏర్పాటు చేశామని, పురపాలక ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.జనవరి 30 వరకు నామినేషన్లను స్వీకరిస్తామని,జనవరి 31న నామినేషన్ల పరిశీలన పూర్తి చేసి సరిగ్గా నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. నామినేషన్ తిరస్కరించిన అభ్యర్థులు ఫిబ్రవరి 1న సాయంత్రం 5 గంటల వరకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, సదరు అప్పీల్స్ ను ఫిబ్రవరి 2న పరిష్కరిస్తామని, ఫిబ్రవరి 3 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 3 సాయంత్రం పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని కలెక్టర్ తెలిపారుఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, పాల్గోన్నారు.



# కూలీలతో వెళుతున్న ఆటోను వెనక నుండి ఢీకొన్న లారీ...

- ముగ్గురు మహిళలకు తీవ్ర గాయాలు..
- పలువురు కూలీలకు స్వల్ప గాయాలు..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29 వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా వైరా మండలం స్టేజి పినపాక

బ్రిడ్జి పై కూలీలతో వెళుతున్న ఆటోను వెనకనుంచి లారీ ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి పలువురు కూలీలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు కొనిజర్ల మండలం గోపవరం గ్రామానికి చెందిన కూలీలు తల్లాడ మండలం మంగాపురం గ్రామంలో మొక్కజొన్న పీకలు తొలగించేందుకు 15 మంది కూలీలతో ఆటో వెళ్తుండగా పినపాక బ్రిడ్జిపై గుంట ఉండటంతో ఆటోను స్లో చేస్తుండగా వెనకనుంచి అతివేగంగా వస్తున్న లారీ ఆటోను ఢీ కొట్టింది ఆటోలో వెనక కూర్చున్న ముగ్గురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి ..ఆటోలో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి ప్రమాద సంఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించటంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై పి,రామారావు, బ్లూ కోట్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ , డ్రైవర్ కిషోర్, గాయపడ్డ మహిళలను108 లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని కూలీలు ఊపిరి పీల్చుకున్నారు.





# ఎన్ఎస్పి కెనాల్ లో ఒక వ్యక్తి మృతదేహం లభ్యం..

- గోపాలపురం గ్రామానికి చెందిన నల్లాని బద్రీనాథ్..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29 వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం బోడియ తండా గ్రామ సమీపంలోని ఎన్ఎస్పి కెనాల్ లో ఓ వ్యక్తి మృతదేహం లభ్యం అయింది. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన నల్లాని బద్రీనాథ్ (45) అనే వ్యక్తి గోపాలపురం గ్రామ సమీపంలోని ఎన్ఎస్పి కెనాల్లో ప్రమాదవశాత్తు జారిపడి అదృశ్యం అయ్యాడు.. కొణిజర్ల మండలం బోడియో తండా సమీపంలో ని ఎన్ఎస్పి కెనాల్ లో మృతదేహం లభ్యం కావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావు కు సమాచారం అందించడంతో కెనాల్ లో మృతదేహాన్ని వెలికి తీసి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతదేహంగా గుర్తించిన పోలీసులు ఖమ్మం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసులో ఉన్న బద్రీనాథ్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కొనిజర్ల ఎస్ఐ సూరజ్ కేసు నమోదు చేశారు.

# 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన...ఉండ్రు వరలక్ష్మి శ్యాం బాబు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29 /వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గా వైరా లైన్స్ క్లబ్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు లయన్ ఉండ్రుశ్యాం బాబు సతీమణి ఉండ్రు వరలక్ష్మి వైరా ఎండిఓ కార్యాలయంలో నామినేషన్ కేంద్రం లో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ సమర్పించారు.. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మీబాయి, వినయ్, హసీనా, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నంబూరు ఓంకార్ కార్తీక్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29 /వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నంబూరి ఓంకార్ కార్తీక్ వైరా వెటర్నరీ హాస్పిటల్ లోని నామినేషన్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా యువజన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నంబూరు కార్తీక్ మాట్లాడుతూ... ప్రజాసేవలో ఉండి అనేక సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన మన వైరా మున్సిపాలిటీలో తన కష్టసుఖాల్లో ఆపదలో మనం అన్న అని పిలిచిన వెంటనే పలికే వ్యక్తి నంబూరి కార్తీక్ అని అన్నారు. ప్రజాసేవ చెయ్యాలని ఆలోచనతో ముందు అడుగు వేస్తున్న వంటి ప్రయత్నానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దలు ప్రముఖులు సంఘాలు, పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోరుకునే ప్రజలు నిజానికి అందరికీ తెలియజేస్తూ మీ అందరి సహకారం సపోర్టు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మీరు నేను మన ప్రతి అడుగు ప్రజల కోసం మన ప్రాంత అభివృద్ధి కొరకు మన అందరి ప్రయత్నం కొరకు అవకాశం కల్పిస్తారని కోరుకుంటున్నాను అని నంబూరి ఓంకార్ కార్తీక్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ,గజ్జల భాస్కరరావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన లగడపాటి లక్ష్మీరాజ్యం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29 /వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ కౌన్సిలర్ లగడపాటి లక్ష్మీరాజ్యం ఎంపీడీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేసారు. ఈ కార్యక్రమం లో లగడపాటి ప్రభాకర్,

తోటకూర శ్రీకాంత్, ఉయ్యూరు రామకృష్ణ , ఉండ్రు శ్యాంబాబు, గంగవరపు కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ దాఖలు చేసిన కట్టా స్వరూపా రాణి...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29/ వైరా (అక్షరం న్యూస్)

బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ చైర్ పర్సన్ అభ్యర్థి గా పార్టీ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు సతీమణి కట్టా స్వరూపారాణి వెటర్నరీ హాస్పిటల్లోని నామినేషన్ కేంద్రం లో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ సమర్పించారు...ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిన్నటి నుండి ఇప్పటివరకు 80 లక్షల మంది దర్శనం

- సమ్మక్క గద్దె చేరుకునే సమయానికి కోటికి మించే అవకాశం..
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29 (అక్షరం న్యూస్)

మేడారం సమ్మక్క--సారక్క మహా జాతరలో భక్తుల తాకిడి గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు తెలిపారు. మేడారంలో మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఈరోజు దాదాపు 80 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని, సమ్మక్క గద్దెపైకి వచ్చే సమయానికి ఈ సంఖ్య కోటికి మించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారానికి తరలివస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. మేడారం జాతర శాశ్వత అభివృద్ధి కోసం ఇప్పటికే 29 ఎకరాల భూమిని సేకరించామని, మరో 41 ఎకరాల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. మొత్తంగా సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మరిన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించనున్నట్లు వివరించారు. దక్షిణ భారత కుంభమేళాగా పేరొందిన మేడారం జాతర ప్రాధాన్యతను మరింత పెంచేందుకు బాసర నుంచి భద్రాచలం వరకు



రూ. 2,500 కోట్ల వ్యయంతో టెంపుల్ సర్క్యూట్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధిలో మేడారం ఆలయాన్ని కూడా భాగంగా చేర్చనున్నట్లు ఆయన ప్రకటించారు. జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రామప్ప--లక్నవరం--జంపన్న వాగు వరకు పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించే ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, వాగుపై చెక్‌డ్యామ్‌లు నిర్మించి శాశ్వత నీటి నిల్వకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. మేడారం ప్రాంతానికి ఇప్పటికే ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని, దాని ప్రకారం అంతర్గత రోడ్ల అభివృద్ధి, ఎకో పార్కుల ఏర్పాటు, పర్యాటక సౌకర్యాల విస్తరణ చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ రెండు రోజుల్లోనే 70 నుంచి 80 లక్షల మంది భక్తులు ఇప్పటికే దర్శనం చేసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో అత్యంత తక్కువ సమయంలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. గతంలో ఇరుకైన రోడ్ల కారణంగా ఇబ్బందులు ఉండేవని, ఈసారి ఫోర్–లేన్ రోడ్లతో రాకపోకలు చాలా సులభమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో శాశ్వత తాగునీటి వ్యవస్థతో పాటు భారీ సంఖ్యలో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా చెట్ల పెంపకం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. జాతర విజయవంతానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికార యంత్రాంగం మరియు మీడియా మిత్రులకు సీతక్క అభినందనలు తెలిపారు. శనివారం సాయంత్రం 4 గంటలకు తల్లులు గద్దెల నుంచి తిరిగి వనప్రవేశం చేయనున్నారని, అప్పటివరకు భక్తులు ఓపికతో దర్శనాలు చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

# పకడ్బందీ ఏర్పాట్లతో మున్సిపాలిటీల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో

నామినేషన్ల ఘటం..

- ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి..
- ఖమ్మం రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29 అక్షరం (న్యూస్)

ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అప్రమత్తంగా ఉంటూ విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఖమ్మం రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపాలిటీ వార్డుల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, హెల్ప్ డెస్క్ లో అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల నియమ, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ

ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు కీలక ఘట్టమని, నామినేషన్ పత్రాలలో ప్రతి అంశాలు సరిగా ఉన్నాయో, లేవో జాగ్రత్తగా నిబంధనల ప్రకారం చూడాలని తెలిపారు.



జిల్లాలోని ఏదులాపురం, వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి ఐదు మున్సిపాలిటీ లలో నామినేషన్లు దాఖలు ప్రక్రియ సజావుగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు విధిగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియ జేయాలని సూచించారు. వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రపోజర్ గా ఉండాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజు వారిగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో నమోదు చేసేందుకు అవగాహనకు హెల్ప్ డెస్క్ లో నివృత్తి చేసుకోవచ్చుని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో తెలుసుకోవాలని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, ఎంపిడీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కప్పు 2026 పినపాక డాన్

# బాస్ స్కూల్లోవిజేతలకు బహుమతులు ప్రదానం..

- గెలిచిన వారు పొంగిపోవొద్దు-..ఓడిన వారు కృంగిపోవొద్దు..
- ఎంపీడీవో శ్రీధర్ రాజు

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం అంబేద్కర్ నగర్ లోని


డాన్ బాస్కో స్కూల్ ఆవరణలో తల్లాడ మండల స్థాయి సియం కప్ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ ఎంపీడీవో శ్రీధర్ రాజు





మాట్లాడుతూ క్రీడలు మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయి.. అని అన్నారు. క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. తాహశీల్దార్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇటువంటి టోర్నమెంట్లు ఉపయోగపడతాయనిలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, డాన్ బాస్కో స్కూల్ ప్రిన్సిపాల్, అంబేద్కర్ నగర్ సర్పంచ్, వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్లు,వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కొండ బాల, మల్లి బాబు యాదవ్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29/వైరా (అక్షరం న్యూస్)

చింతకాని మండలం బస్వాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సోమ నాగేశ్వరరావు మాతృమూర్తి సోమ శేషమ్మ ఇటీవల వృద్ధాప్య కారణాలతో అనారోగ్యంతో మరణించడంతో గురువారం నాడు జరిగిన వారి దశదిన కర్మ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండబాల కోటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి, జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి పాల్గొని శేషమ్మ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మనం ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ, మనకు బాధ కలిగితే ఒక్క తల్లి మనసు మాత్రమే తల్లడిల్లి పోతుంది. అలాంటి మాతృమూర్తి మరణం,

ఆ కుటుంబానికి తీరని లోటుగా మిగిలించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు కుటుంబాన్ని. ఈ కార్యక్రమంలో సోమ సత్యనారాయణ, బుర్ర ముత్తయ్య, సయ్యద్ ఉస్మాన్, అమరయ్య నరసింహారావు, శ్రీకాంత్, నాగరాజు షాజహాన్, వెంకట రామారావు కొండలరావు, రాంబాబు బంధువులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతినగరలో అంగరంగ వైభవంగా ముగిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి త్రయాహ్నిక బ్రహ్మోత్సవాలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి టౌన్షిప్ అ హరి హర దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో నిర్వహించిన త్రయాహ్నిక బ్రహ్మోత్సవాలు గురువారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా ముగిశాయి.

లోక కళ్యాణార్థం, విశ్వ శాంత్యర్థం నిర్వహించిన ఈ బ్రహ్మోత్సవాలలో చివరి రోజున మహా పూర్ణాహుతి, చక్రస్నానం, శ్రీ పుష్ప యాగం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవాలయం పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భగవద్ బంధువులు పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. శ్రీ పుష్ప యాగం అనంతరం బ్రహ్మోత్సవాలను నిర్వహించిన శ్రీమాన్ తిరువరంగం భరద్వాజ్, శ్రీమాన్ తిరువరంగం రామ్, శ్రీమాన్ తిరువరంగం శ్యాం, వంశీ కృష్ణ, జయేంద్ర, అభిరామ్, విష్ణు, శ్రవణ్ గార్లు విచ్చేసిన భక్తులందరికీ వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమాల వివరాలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వానమామలై రామాచార్యులుగారు మరియు హరి హర దేవాలయం కమిటీ సభ్యులు తెలిపారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగియడంతో జ్యోతినగర ప్రాంతం భక్తి పరవశంతో మార్మోగింది



## సమ్మక్క సారక్క జాతరతో పోత్కపల్లిలో పెరిగిన ట్రాఫిక్ ఇబ్బందులు



ఓదెల/ పెద్దపల్లి జనవరి 29(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలోని పోత్కపల్లి గ్రామంలో శ్రీ మేడారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా భక్తుల రాకపోకలు అధిక సంఖ్యలో కొనసాగుతున్నాయి. జాతరకు వివిధ ప్రాంతాల నుంచి భారీగా వాహనాలు తరలిరావడంతో గ్రామంలోని ప్రధాన రహదారులు కిక్కిరిసిపోతున్నాయి. ముఖ్యంగా పీక్ సమయాల్లో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ప్రజలు రోజువారీ పనులకు వెళ్లేందుకు ఆలస్యం అవుతుండగా, అత్యవసర వాహనాల రాకపోకలకూ ఆటంకం కలుగుతోంది. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అలాగే గ్రామస్తుల సమస్యలు తగ్గించేందుకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని గ్రామస్తులు, వాహనదారులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. తగిన పోలీస్ బందోబస్తు, డైవర్షన్లు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కోసం హెల్ప్ డెస్క్

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. నామినేషన్లు, ఎన్నికల నిబంధనలు, ఆన్‌లైన్ ప్రక్రియలు తదితర అంశాలపై అభ్యర్థులకు స్పష్టత కల్పించేందుకు ఈ హెల్ప్‌డెస్క్ అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ హెల్ప్‌డెస్క్‌లో టౌన్ ప్లానింగ్, అర్బన్ ప్లానింగ్ విభాగాలకు చెందిన అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు సేవలందిస్తున్నారు. అభ్యర్థులు తమ సందేహాలను నేరుగా సంప్రదించి నివృత్తి చేసుకునేలా ఫోన్ నంబర్లను కూడా అందుబాటులో ఉంచారు. హెల్ప్‌డెస్క్ ద్వారా ఎన్నికల ప్రక్రియ సాఫీగా సాగేందుకు ఇది దోహద పడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో మునిసిపల్ ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు పెద్దపల్లి జిల్లా ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ కె. పద్మజా రాణి, జిల్లా ఆడిట్ అధికారి బి. సుజాత గురువారం రామగుండం లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు పలు నామినేషన్ కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ, భద్రతా ఏర్పాట్లు, అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వారి వెంట నగరపాలక సంస్థ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. మునిసిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలతో రామగుండంలో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది.






# ప్రకాశ్ నగర్ ఇళ్ళ బాధితులకు న్యాయం చేయాలి..

- సిపిఐ (ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు
- అసిస్టెంట్ కమిషనర్ కు వినతిపత్రం...

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29 (అక్షరం న్యూస్)

ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ ప్రాంతంలో గల ప్రకాశ్ నగర్ కాల్వ కట్ట పై గల ఇళ్ళ కూల్చివేత బాదితుల కు న్యాయం చేయాలని సిపీఐ(ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు కోరారు. ముందుగా కార్పొరేషన్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పార్టీ ప్రతినిధి బృందం గురువారం కూల్చివేత జరిగిన ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించింది. అనంతరం బాధితులతో మాట్లాడింది. ఈ సందర్భంగా పలువురు బాదితులు మాట్లాడుతూ ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా తమ ఇళ్ళ ను కూల్చి వేయడంతో కట్టుబట్టలతో రోడ్డున పడ్డామని విలపించారు .అనంతరం విక్రం,శ్రీనివాస రావు లు మాట్లాడుతూ మంత్రి, కమీషనర్ హామీ ఇచ్చికూడా పేదల ఇళ్లు కూల్చి వేయడం సరైనది కాదని అన్నారు. ఇళ్లు కోల్పోయి రోడ్డున పడ్డ బాధితులను,ఆస్తి నష్టం వాటిల్లిన వారిని ఆదుకోవాలని కోరారు. ఖమ్మం నగరంలో రోడ్లు విస్తరణ చేయడానికి తమ పార్టీకి ఏమి అభ్యంతరం లేదని అదే సందర్భంలో పెద్దగా ట్రాఫిక్ లేని ప్రకాష్ నగర్ ఏరియాలో రోడ్ విస్తరణ అవసరం లేదని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలతో అధికారులు చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. అప్పటి వరకు తమ పార్టీ బాధితులకు అండ గా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు ఎం. ఏ.జబ్బార్,ఎస్.నవీన్ రెడ్డి,త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు,వన్ టౌన్ కార్యదర్శి ఎస్. కె.నాగుల మీరా,35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు,డివిజన్ కమిటీ సభ్యులు షేక్ ఇమామ్,త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. కె.సైదులు,యర్రా రంజిత్,త్రీ టౌన్ ఐద్వా కార్యదర్శి బండారు సునీత,త్రీ టౌన్ పార్టీనాయకులు ఎస్. కె.బాబు,నాయిని నర్సింహా రావు,పోతురాజు జార్జి,రంగు హనుమంతాచారి, పున్నయ్య,జంగం నగేష్ తదితరులు పాల్గొన్నారు.





# రంగ రంగ వైభవంగా వనం వీడి గద్దెకు చేరుకున్న సమ్మక్క తల్లి

ఓదెల/ పెద్దపల్లి జనవరి 29(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోనికొలనురులో గురువారం సమ్మక్కను గద్దెకు తీసుకొచ్చిన కొయ్య పూజారులు

మండలంలోని కొలనూరు ధన గుట్ట గుట్టలలో 52 సంవత్సరాల క్రితం సమ్మక్క సారలమ్మ వ్యవస్థాపకులు గంధంరాజు వెంకటేశ్వరావు ఈ సమ్మక్క సారలమ్మ జాతరకు సుమారు 52 సంవత్సరముల చరిత్ర ఉంది జాతర సందర్భంగా జాతర పరిసర ప్రాంతాలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న తహశీల్దార్ దీరజుకుమార్ ఎస్సై దికొండ రమేష్ గురువారం భక్తుల కోలహాల మధ్య ధనగుట్ట నుండి సమ్మక్క ను కొయ్య పూజారులు డప్పు చప్పులతో శివసత్తి పునకాలతో గద్దెకు తీసుకొచ్చినారు గురువారం సాయంత్రం భక్తులు ప్రజల నాయకుల కొలహాల మధ్య డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా బయలుదేరి ధన గుట్ట నుండి కొయ్య పూజారులు సమ్మక్కను గద్దెకు తీసుకొచ్చినారు గద్దెలపై సమ్మక్క సారలమ్మ వనదేవతలు కొలువుదీరినారు గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క సారలమ్మను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు భక్తులు అంగరంగ వైభవంగా సమ్మక్క సారలమ్మను దర్శించుకుని ఎత్తు బంగారాలతో మొక్కులు చెల్లించుకుంటున్నారు జాతర నలు దిక్కుల లైటింగ్స్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు సమ్మక్క సారలమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు పగడ్బందీగా ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పచ్లు నాయకులు భక్తులు కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు







# డిస్ట్రిక్ట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 1592 కేజీల నిషేధిత గంజాయి దహనం..

- 7 కోట్ల 96 లక్షల రూపాయల విలువ చేసే నిషేధిత గంజాయిన దహనం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29 /తల్లాడ (అక్షరం న్యూస్)

జిల్లాలోని 08 పోలీస్ స్టేషన్లలో నమోదైన 13 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 1592 కేజిల నిషేధిత గంజాయిని బుధవారం మరియు గురువారం రెండు రోజుల పాటు తల్లాడ మండలం గోపాలపేట లోని బయో డిస్పోజల్ ప్లాంట్ పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది. దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారుగా 7 కోట్ల 96 లక్షల రూపాయలు ఉంటుంది. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనలతో సభ్యులైన పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కోర్టు వారి అనుమతి తీసుకుని ఈ నిషేధిత గంజాయిని ఈ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేయడం జరిగింది. ఎన్ డిపిఎస్ యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందని ఎస్పీ తెలియజేసారు. కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారని,ఈ విధంగా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో 60 నామినేషన్లు దాఖలు..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29/ వైరా (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ లో

రెండవ రోజు బిఆర్ఎస్, సిపిఎం కాంగ్రెస్ పార్టీ నుండి కౌన్సిలర్ అభ్యర్థులుగా 60 మంది నామినేషన్లు దాఖలు చేశారు నామినేషన్లు కేంద్రాలను మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర పరిశీలకులు పవన్ పరిశీలించారు. నామినేషన్ల కేంద్రాల వద్ద ఎలాంటి ఘర్షణలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల్లో కౌన్సిలర్లుగా పోటీ చేసేందుకు ఆశావాహులు ఎక్కువగా కావడంతో ఎవరికి వారు ఒంటరిగా నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఇంకా ఎవరికీ బి ఫారం లు అధిష్టానం ప్రకటించకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నుండి ఒక్కో వార్డుకి ముగ్గురు చొప్పున నామినేషన్లు దాఖలు చేసేందుకు సిద్ధమయ్యారు. బిఆర్ఎస్ కౌన్సిలర్స్ నామినేషన్స్ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాజీ ఎంపీ నామానాగేశ్వరరావు ఎమ్మెల్సీ తాతా మధు హాజరయ్యారు. బీఆర్ఎస్ పార్టీ మొదటి విడతలో కొంతమంది అభ్యర్థులకు బి ఫారం లు కేటాయించారు టిఆర్ఎస్ పొత్తులో సిపిఎం పార్టీకి కొన్ని వార్డులు కేటాయించడంతో సిపిఎం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తంగా నామినేషన్ కేంద్రాల వద్ద ఎన్నికల కోలాహలం ఏర్పడింది ఎలాంటి అవాంఛనీయ సంఘటన పోలీసులు 144 సెక్షన్ విధించారు.



## స్థానాల లక్ష్యంపురం జాతర వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి
- ఘన స్వాగతం పలికిన.
- శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం
- చైర్మన్ దొడ్డ ఉష రాణి ఆలయం అర్చకులు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29/ వైరా (అక్షరం న్యూస్)

వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ కి ఘన స్వాగతం పలికిన శ్రీ రాములింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ దొడ్డ ఉషారాణి ఆలయ అర్చకులు.

శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సతీసమేతగా కళ్యాణానికి విచ్చేశారు. కావున జాతర సజావుగా సాగాలని దానికి కావలసిన ఏర్పాట్లు నిత్యం పర్యవేక్షించాలని సుమారు 2 లక్షల మంది జనాభా ఈ జాతరకు వస్తారు భక్తులకు ఎటువంటి అసవకర్యం లేకుండా చూడవలసిన బాధ్యత మీ పై ఉందని ఎక్కడ నిర్లక్ష్యం వహించ వద్దని ఆదేశించారు... అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదగాజాతర వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, గ్రామ పంచాయతీ సర్పంచ్ నూతి వెంకటేశ్వర్లు దొడ్డ పుల్లయ్య, మల్లు రామకృష్ణ దేవాలయ ధర్మకర్తలు, ఉప సర్పంచ్ అమ్మిక వెంకటేశ్వరరావు, అధికార్లు తహసీల్దార్ సురేష్, ఆలయాల ఈవో చంద్రశేఖర్, తదితర పాల్గొన్నారు

## వైభవంగా శ్రీమహాదేవ స్వామి ఆలయ పంచమ వార్షికోత్సవం





జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జనవరి 29:

మండల కేంద్రంలోని శ్రీమహాదేవ స్వామి ఆలయ పంచమ వార్షికోత్సవం గురు వారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పూజారులు దేవగిరి సంతోష్ శర్మ, దేవగిరి శ్యాం శర్మ, ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో హోమం ఏర్పాటు చేయడంతో పాటు అర్చనలు. ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రజలందరికి పరమ శివుడి ఆశీస్సులు ఉండాలని నిర్వహించిన ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్దఉపేందర్-రేణుక దంపతులతో పాటు వేద కుమార్,వినయ్ కుమార్, బచ్చు చిరంజీవులు, కూరెళ్ల చిన్నఉపేందర్, గందె వీరయ్య, కూరెళ్ల గౌరిశం కర్. పడకంటి రవీందర్, తుమ్మలపల్లి సో మేశ్వర్, గందె రవి, హరిప్రసాద్, కోళ్ల రవి, పుల్లూరి మణికంఠ, విజయభాస్కర్ రెడ్డి తో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 1 నుండి వైరా ప్రాజెక్ట్ ఆయకట్టుకు వారబంది విధానం

**వైరా నీటిపారుదల శాఖ డిఈ శ్రీనివాసరావు**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి/ 29 వైరా (అక్షరం న్యూస్)

. వైరా ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులు వివిధ రకాల వేసంగి పంటలు సాగు చేసి ఉన్నారని, వాటి సంరక్షణ కోసం, నీరు వృథా కాకుండా వారబంది విధానం అమలు చేయక తప్పని పరిస్థితి ఉన్నందున ఫిబ్రవరి 1 వ తేదీ నుండి వారబంది విధానం అమలు చేస్తున్నట్లు నీటి పారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 1 వ తేదీ నుండి 6 తేదీ వరకు నీటి సరఫరా ఉండదని, 7వ తేదీ నుండి 15 వ తేదీ వరకు నీటి సరఫరా ఉంటుందని, 16 నుండి 21 వరకు సరఫరా ఉండదని,22 నుండి మార్చి 1 వరకు నీటి సరఫరా ఉంటుందని , మార్చి 3 నుండి 8 వరకు బంద్ ఉంటుందని,మార్చి 9 నుండి 17 వరకు నీటి సరఫరా ఉంటుందని తెలిపారు. మార్చి 18 నుండి 23 వరకు నీటి సరఫరా బంద్ ఉంటుందని, మార్చి 24 నుండి ఏప్రిల్ 1 వరకు నీటి సరఫరా ఉంటుందని, ఏప్రిల్ 2 నుండి 7 వరకు బంద్ ఉంటుందని, 8 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు నీటి సరఫరా ఉంటుందని ఏప్రిల్ 17 నుండి ప్రాజెక్ట్ నుండి పూర్తిగా నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. రైతులు ఈ విషయాన్ని గుర్తించి నీటిని పొదుపుగా వృథా కాకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# ఎన్టిపిసి జిల్లా పరిషత్ హైస్కూల్లో 10 డివిజన్ల లో నామినేషన్లు





జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణలో భాగంగా గురువారం రామగుండంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. సాయంత్రం ఆరు గంటల వరకు జరిగిన నామినేషన్ ప్రక్రియలో వివిధ వార్డుల నుంచి మొత్తం ఇరవై మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. ఇందులో 25వ వార్డు (జనరల్)కు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి ఒకరు, కాంగ్రెస్ పార్టీ నుంచి ఒకరు నామినేషన్ దాఖలు చేశారు. 26వ వార్డుకు భారతీయ జనతా పార్టీ నుంచి ఇద్దరు, భారత రాష్ట్ర సమితి నుంచి ఒకరు నామినేషన్లు వేశారు. 27వ వార్డుకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఒకరు, స్వతంత్ర అభ్యర్థి ఒకరు, కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు మొత్తం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. 28వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ ఇద్దరు, భారత రాష్ట్ర సమితి ఇద్దరు, స్వతంత్ర అభ్యర్థి ఒకరు నామినేషన్ సమర్పించారు. 29వ వార్డుకు భారతీయ జనతా పార్టీ ఒకరు, భారత రాష్ట్ర సమితి ఇద్దరు, కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు మొత్తం ఆరు నామినేషన్లు వచ్చాయి. 30వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ ఒకరు, భారత రాష్ట్ర సమితి ఒకరు నామినేషన్ దాఖలు చేశారు. ఇదే సమయంలో ఎన్టీపీసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మరో నామినేషన్ కేంద్రంలో వివిధ వార్డుల నుంచి ఇరవై రెండు మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 49వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదుగురు, భారత రాష్ట్ర సమితి నుంచి ఒకరు, స్వతంత్రులుగా ఇద్దరు మొత్తం ఎనిమిది నామినేషన్లు వచ్చాయి.

48వ వార్డుకు భారత రాష్ట్ర సమితి నుంచి ఒకరు నామినేషన్ వేశారు. 21వ వార్డుకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఒకరు, కాంగ్రెస్ పార్టీ ఇద్దరు, భారత రాష్ట్ర సమితి ఒకరు, భారతీయ జనతా పార్టీ ఒకరు, స్వతంత్ర అభ్యర్థి ఒకరు మొత్తం ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి. 24వ వార్డుకు భారత రాష్ట్ర సమితి ఒకరు, భారతీయ జనతా పార్టీ ఒకరు నామినేషన్ సమర్పించారు. 23వ వార్డుకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఒకరు, భారతీయ జనతా పార్టీ ఒకరు, భారత రాష్ట్ర సమితి ఒకరు మొత్తం మూడు నామినేషన్లు వచ్చాయి. 33వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ ముగ్గురు, భారతీయ జనతా పార్టీ ఒకరు నామినేషన్ దాఖలు చేశారు. 31వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ నుంచి ముగ్గురు నామినేషన్లు వచ్చాయి. 22వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ ఒకరు, భారతీయ జనతా పార్టీ ఒకరు నామినేషన్ సమర్పించారు. 32వ వార్డుకు భారతీయ జనతా పార్టీ ఒకరు, స్వతంత్ర అభ్యర్థి ఒకరు నామినేషన్ వేశారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని అధికారులు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల సంఖ్య పెరగడంతో రామగుండం రాజకీయ వాతావరణం మరింత ఉత్కంఠగా మారింది. జ్యోతి నగర్ టౌన్షిప్ వార్డ్ నుంచి బిజెపి అభ్యర్థిగా చల్లా శోభారాణి నామినేషన్ వేశారు ఈ కార్యక్రమంలో చల్ల సత్యనారాయణరెడ్డి ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి సాగర్ రాజు పాల్గొన్నారు. గౌతమి నగర్ నుంచి సోమవరపు లావణ్య నామినేషన్ దాఖలు చేయగా టౌన్షిప్ లోని కాంగ్రెస్ అభ్యర్థులుగా కొలిపాక సుజాత కులను కవితా రెడ్డి నామినేషన్ వేశారు.



# గ్రామ సంఘాల పటిష్టతే సర్ప్ ముఖ్య లక్ష్యం





**సర్ఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పోలిపుంగు ఆంజనేయులు**

.ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29 /తల్లాడ ( అక్షరం న్యూస్)

జిల్లాలోని అన్ని గ్రామ సంఘాల పటిష్టతే ముఖ్య లక్షమని జిల్లా సంస్థగత నిర్మాణం ప్రాజెక్టు మేనేజర్ పోలిపుంగు ఆంజనేయులు అన్నారు స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో రెండు రోజులుగా జరుగుతున్న గ్రామ సమాఖ్య ప్రతినిధుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొని గ్రామాలలో ఉన్న స్వయం సహాయక సంఘాల పటిష్టమైన నాయకత్వం కోసం గ్రామ సంఘాల సమావేశాలు ప్రతినెలా జరగాలని పుస్తక నిర్వహణ ఆర్థిక అక్షరాస్యత జీవనోపాదుల మెరుగుదల బ్యాంకు రుణాలు వినియోగం జీవనోపాదులకు మాత్రమే ఉండాలి అని విశ్వసించారు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పటిష్టమైన ప్రణాళికను రచించిందని సీఈవో శ్రీమతి దివ్య దేవరాజను సారథ్యంలో రాష్ట్రంలో ఉన్న అన్ని మండల సమాఖ్య ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయబడిందని అన్నారు. భవిష్యత్తులో గ్రామ సమాఖ్యల ద్వారా వ్యాపార ప్రణాళిక రచించేందుకు ప్రణాళికలు జరుగుతున్నాయని దీనికోసం ప్రతి సమాఖ్య సభ్యురాలు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏపిఎం రవికుమార్ మాట్లాడుతూ గ్రామాలలో చిన్న సంఘాలు గ్రామ సంఘాలు అభివృద్ధి చెందితేనే సెర్ప్ ఫలాలు లభిస్తాయని అందుకోసం ప్రతి ఒక్క సభ్యురాలు కృషి చేయాలని కోరారు ముఖ్యంగా గ్రూపు యొక్క అప్పులు నిర్వహణ సమావేశాల నిర్వహణ బ్యాంకు రుణాలకు తిరిగి చెల్లింపు సక్రమంగా ఉండాలని బకాయిలు లేకుండా చూసుకొని ఏ గ్రేడ్ సంఘాలుగా తయారు కావాలని అందుకు అన్ని సహాయ సహకారాలు మండల సమాఖ్య నుంచి అందిస్తామని తెలియజేశారు. నల్గొండ జిల్లా నుంచి వచ్చిన నజీమా బేగం మరియు లక్ష్మి ఇరువురు సిఆర్పిలుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం అనంతరం గ్రామ సంఘాల ప్రసిద్ధులుగా పని చేస్తూ వీటివల జరిగిన ఎన్నికలలో మల్లారం గోపాలపేట సర్పంచులుగా ఉప సర్పంచ్ గా ఎన్నికైన సుధారాణి, యశోద లను సమాఖ్య సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు ఐ స్వప్న కార్యదర్శి ఉపారాణి కోశాధికారి త్రివేణి అకౌంటెంట్ స్వాతి సీసీలు భారతి సీత భద్రమ్మ నిర్మల అస్మత్ సాయమ్మ కంప్యూటర్ ఆపరేటర్ సోంబాబు, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు..



## పురపాలక ఎన్నికల మీడియా కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి





ఖమ్మం / స్టాఫ్ రిపోర్టర్ జనవరి 29( అక్షరం న్యూస్)

కలెక్టరేట్ మొదటి అంతస్తు, ఎఫ్-3లో గల జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా కేంద్రాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి గురువారం ప్రారంభించారు. పురపాలక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా కేంద్రం ద్వారా నిఘా పెట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంబంధ సమాచారం మీడియా కు ఎప్పటికప్పుడు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. ప్రింట్ మీడియాలో ప్రచార ఖర్చుపై నిఘా, ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రచార అనుమతులకు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీ సభ్యులు, కార్యాలయ టైపిస్ట్ కె. ప్రవల్లిక, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, హరీష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# తెలంగాణలో పట్టణ పోరుకు రంగం సిద్ధం !

హైదరాబాద్,జనవరి29 అక్షరం న్యూస్)

ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగ. సవాళ్లు, ప్రతి సవాళ్లతో కాలం గడిపేయవచ్చు. అనుయాయులను గెలిపించుకునేందుకు ఆరాటపడం తప్ప మరోటి ఉండదు. మొన్నటికి మొన్న తెలంగాణలో గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల సందడి ముగిసింది. ఇప్పుడు మున్సిపల ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ పార్టీల్లో హడావిడి జోరందుకుంది. పార్టీ పరంగానే ఎన్నికలు జరగనున్న కారణంగా అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటే మున్సిపాలిటీల్లో పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో పట్టణాలు, గ్రేటర్ హైదరాబాద్ ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా మున్సిపల్ పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. బుధవారం నుంచి నామినేషన్ల ఘట్టం మొదలయ్యింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంతోపాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధమైంది. మొత్తంగా పంచాయితీ తరవాత ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల పక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయ్యింది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగా ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కోనున్నట్లు కమిషనర్ తెలిపారు. షెడ్యూల్ విడుదలతో పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని పట్టణాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో అభ్యర్థులు తలమునకల య్యారు.




సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గు చూపుతారు. పురపోరులో పాల్గొనదల్చిన అభ్యర్థులు ఇప్పటికే భారీగా ఖర్చు పెట్టారు. ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు తెరలేవనున్నది. ఇదిలా ఉంటే పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహ లాడుతున్నాయి. పార్టీ గుర్తింపు ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించు కునేందుకు ప్రయత్నాలు అప్పుడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి చేపట్టబోతున్నారు. పట్టణాలు, వార్డుల్లో మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుం డటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు. అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుందనే బాధ కూడా అభ్యర్థుల్లో ఉంది. మొత్తంగా పట్టణాల్లో హడావిడి కొనసాగుతోంది.

# చేనేతలకు ప్రభుత్వం శుభవార్త

**ఉచిత కరోంట్ సరఫరాకు అంగీకారం**

**ఎప్రిల్ ఉ నుంచి ఉచిత విద్యుత్ సరఫరాకు హామీ**

అమరావతి,జనవరి 29 ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం నేతన్నలకు శుభవార్త చెప్పింది. చేనేత మగ్గాలకు ఉచిత కరెంట్ సరఫరా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. హ్యాండ్లూమ్ మగ్గానికి 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందించనుంది. ఈ పథకం కింద 93 వేల కుటుంబాలకు లబ్ది చేకూరనుంది. మర మగ్గానికి 500 యూనిట్ల ఉచిత కరెంట్ అందించనుంది. దీని ద్వారా 10,534 కుటుంబాలకు లబ్ది చేకూరనుంది. చేనేత మగ్గాలకు ఉచిత కరెంట్ అమలుపై మంత్రి సవిత మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో చేనేతలకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని, ఇప్పుడు ఆ హామీని నెరవేరుస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో హ్యాండ్లూమ్‌లకు 200 యూనిట్లు, పవర్ లూమ్‌లకు 500 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తామని చెప్పామని, ఇప్పుడు అమలు చేస్తున్నామని ఆమె అన్నారు. పథకం ద్వారా చేనేత, పవర్‌లూమ్ కార్మికులకు ఆర్థికంగా ఊరట కలుగుతుందని చెప్పారు. మగ్గానికి 200 యూనిట్ల చొప్పున నెలకు దాదాపు రూ.720 చొప్పున.. ఏడాదికి రూ.8,640 ఆదా అవుతుందని వెల్లడించారు. నేతన్నలకు 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్ ఇస్తామన్న హామీని కూడా అమలు చేస్తామని అన్నారు.

# గుండెపోటుతో సినీ సంగీత దర్శకుడు నల్లూరి మృతి

**సుధీర్ మృతికి పలువురు ప్రముఖుల సంతాపం**

హైదరాబాద్,జనవరి 29 ప్రముఖ టీవీ, సినీ సంగీత దర్శకుడు నల్లూరి సుధీర్ కుమార్ గుండెపోటుతో గురువారం తెల్లవారుజామున కన్నుమూశారు. టీవీ ధారావాహికలకు సంగీతం అందించిన సుధీర్ కుమార్ పలు నంది అవార్డులను అందుకున్నారు. రెండున్నర దశాబ్దాలపాటు టీవీ, రేడియో రంగాలలో, చిత్రసీమలోనూ సంగీత దర్శకుడిగా రాణించిన నల్లూరి సుధీర్ కుమార్ హైదరాబాద్ దూరదర్శన్ తొలినాళ్ళలో వందలాది పాటలను స్వరపరిచారు. టీవీ ధారావాహికలకు, స్పెషల్ ఎపిసోడ్స్ కు సంగీతం అందించిన ఆయన ఎన్నో నంది అవార్డులను అందుకున్నారు. పలు చిత్రాలకూ ఆయన సంగీతం అందించారు. ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ దర్శకత్వం వహించిన తొలి చిత్రం 'అగ్ని ప్రవేశం'కు ఆయనే సంగీత దర్శకుడు. అలానే తమ్మారెడ్డి భరద్వాజ రూపొందించిన 'కూతురు', 'అమ్మో అల్లుడా' తదితర చిత్రాలకు సంగీతం అందించారు. 2024లో తారకరత్న హీరోగా నటించిన 'ఎస్ -9' ఆయన సంగీతం సమకూర్చిన చివరి చిత్రం. మచిలీపట్నం మల్కాపట్నంకు చెందిన సుధీర్ కుమార్ నోబుల్ కళాశాల పూర్వ విద్యార్థి. యుక్తవయసులోనే హైదరాబాద్‌కు వచ్చి అక్కడే స్థిరపడ్డారు. ఆయన తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయులు.ఆయన మృతికి పలువురు టీవీ, సినీరంగాలకు చెందిన వారు సంతాపం తెలిపారు.

# తిరుపతి లడ్డూపై భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ప్రచారం

**జంతువుల కొవ్వు కలవలేదని సిట్ తేల్చింది**

**ఆరోపణలపై సుప్రీంను ఆశ్రయిస్తామన్న వైవి సుబ్బారెడ్డి**

న్యూఢిల్లీ,జనవరి 29 : టీటీడీ దేవస్థానానికి సంబంధించి కల్తీ నెయ్యి అంశంపై సుప్రీంకోర్టు నియమించిన సిట్.. నెల్లూరు ఏసీబీ కోర్టులో ఛార్జ్ షీట్ సమర్పించిందని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఫైనల్ చార్జ్‌షీట్‌లో నెయ్యిలో కల్తీ జరిగిందని, కానీ జంతు కొవ్వు లేదని సిట్ చెప్పిందని

ప్రస్తావించారు. వైసీపీ హయాంలో స్వామివారికి సమర్పించే ప్రసాదంలో కూడా నెయ్యికి బదులు యానిమల్ ఫ్యాట్ వాడారని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారని గుర్తుచేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉండే శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినే పరిస్థితి వచ్చిందని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. దేశంలో ఎంతోమంది భక్తులు ఆందోళనకు లోనయ్యారని చెప్పుకొచ్చారు. స్వామి వారి ప్రసాదంలో జంతువు కొవ్వు కలిపారని వస్తున్న వార్తలపై తాను సుప్రీంకోర్టును ఆశ్రయించానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసే సిట్ విచారణపై తమకు నమ్మకం లేదని.. సుప్రీం కోర్టులో స్వతంత్ర దర్యాప్తు సంస్థల ద్వారా విచారణ జరిపించాలని పిటిషన్ వేశానని ప్రస్తావించారు. 'విచారణ రిపోర్టు రాకుండానే రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నవారు మాట్లాడటం సరికాదని సుప్రీంకోర్టు కూడా చెప్పింది. తిరుపతి లడ్డూ విషయం ఎంతోమంది భక్తుల మనోభావాలకు సంబంధించింది. 2024 జూలైలో సప్లై చేసిన నెయ్యిలో కల్తీ జరిగిందా లేదా అనే విషయం నిర్ధారణ చేయాలని సిట్ వేశారు. ఆ నెయ్యిని స్వామివారి ప్రసాదంలో వాడారో లేదో తేల్చాలని సిట్ వేశారు. నెయ్యిలో కల్తీ జరిగింది, కానీ జంతువు కొవ్వు కలవలేదని స్పష్టంగా సిట్ చెప్పింది. వైసీపీ హయాంలో జూలైలో నాలుగు ట్యాంకర్లు వస్తే వాటిలో కూడా జంతువుల కొవ్వు కలవలేదని తేల్చి చెప్పారు. ఆ నాలుగు ట్యాంకర్ల నెయ్యిని సైతం వేరే రూపంలో టీటీడీకి సప్లై చేసి లడ్డూ తయారీలో వాడారు. నాపై, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అవినీతి ఆరోపణలు చేశారు. మాపై చేసిన ఆరోపణలపై కోర్టును ఆశ్రయిస్తాం' అని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

## దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు

**ఐరోపా సమాఖ్యతో ఒప్పందంపై మోడీ**





న్యూఢిల్లీ,జనవరి29అక్షరం న్యూస్)

పార్లమెంటు సమావేశాలు బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. గురువారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా మీడియాతో ప్రధాని మోదీ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీ పార్లమెంట్ వద్ద మీడియాతో మాట్లాడారు. దేశ అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఏ నిర్ణయమైనా తీసుకుంటుందని అన్నారు. ప్రజల అభివృద్ధి సౌభాగ్యాలే లక్ష్యంగా పథకాలు, నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఆధునిక సాంకేతికతలో మార్పులకు అనుగుణంగా తామూ మారతామని చెప్పారు. అయితే, ప్రజలకు మేలు చేకూర్చే విధంగా తమ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటూ సాంకేతికతను జోడించి ముందుకు సాగుతామని అన్నారు. ప్రజల స్థానాన్ని సాంకేతికత భర్తీ చేయజాలదని కూడా ప్రధాని స్పష్టం చేశారు. ఞాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిందని అన్నారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణమని చెప్పారు. ఇక ఈయూతో వాణిజ్య ఒప్పందంతో కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ప్రధాని తెలిపారు. ఈ ఒప్పందం నుంచి భారత పారిశ్రామిక వర్గాలు లబ్దిపొందాలని సూచించారు. నాణ్యమైన ఉత్పత్తులను ఈయూ దేశాలకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఐరోపా సమాఖ్యతో కుదిరిన స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించారు. అది శుభసూచికమన్నారు. రీఫార్మ్-పెర్ఫామ్- ట్రాన్స్‌ఫామ్ అంటూ బ్జడెట్ టోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం భారత్ రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌లో ముందుకెళ్తోందని, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందని చెప్పారు. అలాగే సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదని మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించింది. ప్రపంచానికి భారత్ ఆశాకిరణం. అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా భారత్ దూసుకెళ్తోంది. వికసిత్ భారత్ కోసం ఎంపీలు కృషి చేయాలి. పెండింగ్ సమస్యలకు పరిష్కారాలు లభిస్తుండటంతో భారత్‌ను సుస్థిరదేశంగా ప్రపంచం చూస్తోంది. ట్రేడ్‌డీల్‌తో కొత్త మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. వాటినుంచి తయారీదారులు లబ్ది పొందాలని కోరుతున్నాను. ఈయూలోని 27 దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని పేర్కొన్నారు. మనం టెక్నాలజీతో పోటీపడతాం. దానిని అందిపుచ్చుకుంటాం. దాని సామర్థ్యాన్ని అంగీకరిస్తాం. అయితే అది మనుషులను భర్తీ చేయలేదని అన్నారు.

## హెచ్-1బీ వీసాల దుర్వినియోగం

**విచారణకు దిగిన టెక్సాస్**




న్యూయార్క్,జనవరి29అక్షరం న్యూస్)

హెచ్-1బీ వీసాల దుర్వినియోగం ఆరోపణలపై టెక్సాస్ చర్యలు చేపట్టింది. స్థానికంగా ఉన్న కొన్ని సంస్థలను లక్ష్యంగా చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టింది. ఈ మేరకు టెక్సాస్ ఆఫీస్ ఆఫ్ అటార్నీ జనరల్ తాజాగా ఓ ప్రకటనను విడుదల చేసింది. ఉత్తర టెక్సాస్‌కు చెందిన మూడు సంస్థలకు సివిల్ ఇన్వెస్టిగేషన్ డిమాండ్స్ జారీ చేసినట్లు అటార్నీ జనరల్ కెన్ పాక్స్టన్ ఆ ప్రకటనలో వెల్లడించారు. దీంతో ఆ కంపెనీలు తమ వ్యాపార కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, నియామక విధానాలకు సంబంధించిన పత్రాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ కంపెనీలు 'ఘోస్ట్' సంస్థలను సృష్టించి హెచ్-1బీ వీసాలను పొందేందుకు మోసపూరిత విధానాలను అనుసరించి ఉంటారని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. అయితే, ఆ కంపెనీలు ఏంటనే వివరాలను మాత్రం అటార్నీ జనరల్ కార్యాలయం వెల్లడించలేదు. హెచ్-1బీ వీసా కార్యక్రమం దుర్వినియోగంపై పెద్దఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతోన్న వేళ.. టెక్సాస్ ఈ దర్యాప్తు చేపట్టడం స్థానికంగా ప్రాధాన్యం సంతరించు కుంది. ఇప్పటికే కొత్త హెచ్-1బీ వీసా దరఖాస్తులను తక్షణం నిలిపివేయాలని టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంస్థలు, విశ్వవిద్యాలయాలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. హెచ్-1బీ వీసాల జారీ దుర్వినియోగం అవుతోందని, స్థానిక ఉద్యోగాలు అమెరికన్ కార్మికులకే చెందాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రెగ్ అబాట్ ప్రకటించారు.2027 మే 31 వరకు ఈ నిర్ణయం అమలులో ఉంటుందన్నారు.

## చైన్ స్నాచింగ్‌లపై అవాస్తవ ప్రచారాలు

**సోషల్ మీడియా పుకార్లపై కమిషన్ సజ్జన్నార్**

హైదరాబాద్,జనవరి 29 బంగారం రేట్లు పెరగడంతో చైన్ స్నాచింగ్‌లు విపరీతంగా పెరిగిపోయాయని, అంతర్రాష్ట్ర ముఠాలు హైదరాబాద్‌లో మకాం వేశాయంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నమ్మవద్దని అదంతా ఉత్తిదే అని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. ఇలాంటి ప్రచారాలు రావడంపై ఆయన స్పందించారు. ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు. ఇలాంటివి నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తూ 'ఎక్స్'లో ఆయన పోస్టు పెట్టారు. దయచేసి సోషల్ మీడియాలో వచ్చే ధ్రువీకరించని వార్తలను, భయపెట్టే పోస్టులను ఫార్వార్డ్ చేయకండి. భయాందోళనలు సృష్టించేలా అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం. హైదరాబాద్ నగరం పూర్తిగా సురక్షితం. శాంతిభద్రతల పరిరక్షణలో మాకు సహకరించండి. ఏదైనా అనుమానం వస్తే డయల్ 100కు కాల్ చేయండి. నిశ్చింతగా ఉండండి. మీ భద్రతే మా బాధ్యతని పేర్కొన్నారు.

## మీకు లివర్ వ్యాధులు ఉంటే చర్మం ఈ లక్షణాలను తెలియజేస్తుంది..!



సాధారణంగా కాలేయ వ్యాధులు చాలా నిశ్శబ్దంగా అభివృద్ధి చెందుతాయి. సమస్య మొదలయ్యే ముందు సంకేతాలు తక్కువగా ఉండడం లేదా అస్సలు ఉండకపోవడం జరుగుతుంది. దీంతో లక్షణాలను గుర్తించలేక చాలా మంది తీవ్ర అనారోగ్యానికి గురవుతూ ఉంటారు. కానీ మన చర్మం కాలేయ వ్యాధి లక్షణాలను చూపిస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఈ లక్షణాలు చాలా సూక్ష్మమైనవే అయినప్పటికీ తీవ్రమైన కాలేయ సమస్యలను సూచిస్తుందని వైద్యులు పేర్కొంటున్నారు. చర్మం పసుపు రంగులోకి మారడం, దురద వంటి లక్షణాలు హెపటైటిస్ వంటి తీవ్రమైన సమస్యలను సూచిస్తాయి. ఈ లక్షణాలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స తీసుకోవడం వల్ల మనం తీవ్ర అనారోగ్యానికి గురి కాకుండా ఉంటాం. కాలేయ సమస్యలను తెలియజేసే, విస్మరించకూడని చర్మ సంబంధిత లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### చర్మం పసుపుగా మారడం..

కాలేయ పనితీరు దెబ్బతినడం వల్ల కనిపించే సాధారణ లక్షణాల్లో కామెర్లు ఒకటి. ఎర్ర రక్తకణాల విచ్ఛిన్నం ఫలితంగా ఏర్పడే బైలిరుబిన్ ను కాలేయం ప్రాసెస్ చేయలేదు. దీంతో పసుపు రంగులో ఉండే బైలిరుబిన్ రక్తం, కణజాలాలలో పేరుకుపోతుంది. దీనివల్ల చర్మం పసుపు రంగులోకి మారుతుంది. కామెర్లు తీవ్రమైన కాలేయ అనారోగ్యానికి సంకేతం కనుక ఈ లక్షణం కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది. మన శరీరంలో ముఖం, మెడ, చేతులు, ఛాతిపై ఎరుపు రంగులో వెబ్ ఆకారంలో రక్తనాళాలు విస్తరించి కనిపిస్తాయి. కాలేయం ఈస్ట్రోజన్ హార్మోన్ ను సరిగ్గా జీవక్రియ చేయలేనప్పుడు ఇలా జరుగుతుంది. ఇది దీర్ఘకాలంగా కాలేయం పనిచేయకపోవడాన్ని సూచిస్తుంది. ఆల్కహాల్ లేదా బలహీనమైన కాలేయ పనితీరు ఉన్న వ్యక్తుల్లో చర్మంపై సాలీడు (వెబ్) లాంటి రక్తనాళాలు ఎక్కువగా కనిపిస్తాయి. గర్భిణీ స్త్రీలల్లో కూడా ఇవి కనిపిస్తాయి. అయితే అకస్మాత్తుగా ప్రారంభమైతే మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు.

### అరచేతుల్లో ఎరుపుదనం..

అరచేతిలో అలాగే బొటనవేలు, చిటికిన వేలు బేస్ వద్ద నిరంతరం ఎరుపుగా ఉంటుంది. దీర్ఘకాలిక కాలేయ వ్యాధి కారణంగా రక్తప్రవాహంలో, హార్మోన్ల అసమతుల్యత కారణంగా ఈ లక్షణాలు కనిపిస్తాయి. ఫ్యాటీ లివర్ తో పాటు ఆటోఇమ్యూన్ హైపటైటిస్, కాలేయ ఒత్తిడి వంటి అనారోగ్య సమస్యలతో బాధపడే వారిలో ఎక్కువగా ఈ లక్షణం కనిపిస్తుంది. ఇటువంటి కాలేయ సమస్యలు కూడా తీవ్ర అనారోగ్యానికి దారి తీస్తాయి కనుక నిర్లక్ష్యం చేయకూడదు. కాలేయం పనిచేయకపోవడం వల్ల రక్తంలో పిత్త ఆమ్లాలు పేరుకుపోతాయి. దీంతో తీవ్రమైన దురద వస్తుంది. ముఖ్యంగా రాత్రి సమయంలో దురద ఎక్కువగా ఉంటుంది. చేతులు, కాళ్లు, అవయవాలను ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. కొలెస్టాసిస్ లేదా ప్రైమరీ బిలియరీ కోలాంగైటిస్ వంటి సమస్యలతో బాధపడే వారిలో దురద వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీర్ఘకాలం పాటు భరించలేని దురద ఉన్నట్లయితే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

### చర్మంపై నల్లని మచ్చలు..

చర్మం నల్లగా మారడంతో పాటు కళ్లు, నోరు, చంకల చుట్టూ కూడా చర్మం నల్లగా మారుతుంది. దీర్ఘకాలిక కాలేయం వ్యాధితో బాధపడే వారిలో ఇలా జరుగుతుంది. హార్మోన్ల అసమతుల్యత, ఇన్సులిన్ నిరోధకత కారణంగా, కాలేయం పనిచేయకపోవడం వల్ల శరీరంలో మెలనిన్ పెరగడం వల్ల ఇలా జరుగుతుంది. హిమోక్రోమాటోసిస్, ఆటో ఇమ్యూన్ లివర్ డిసీజ్, నాన్ ఆల్కహాలిక్ స్టీటోహెపటైసిస్ వంటి సమస్యలతో బాధపడే వారిలో హైపర్ పిగ్మెంటేషన్ కలుగుతుందని అధ్యయనాల ద్వారా కనుగొన్నారు.
ఇక లక్షణాలు మొదట్లో చిన్నగా ఉన్నప్పటికీ కాలేయ వ్యాధిని గుర్తించడంలో కీలకంగా పనిచేస్తాయి. సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం, వ్యాయామం చేయడం, మద్యపానం మానేయడం, క్రమంగా తప్పకుండా కాలేయ సంబంధిత పరీక్షలు చేయించుకవడం వల్ల కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ముందుగా గుర్తించడం వల్ల కాలేయ నష్టాన్ని తగ్గించడంతో పాటు ప్రాణాపాయ స్థితి నుండి బయటపడవచ్చని వైద్యులు చెబుతున్నారు.

# ధూమపానం, మద్యపానం కలిపి చేస్తే ఆరోగ్యానికి ఎంతో నష్టం.. ఏం జరుగుతుందంటే..

మనిషి శరీరానికి ధూమపానం, మద్యపానం రెండూ కూడా హానిని కలిగిస్తాయి. వీటిని రెండింటిని కలపడం వల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గుండె జబ్బులు, జీర్ణ సమస్యలు, క్యాన్సర్ వంటి తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. కొంతమంది అప్పుడప్పుడు తాగే మద్యం, ధూమపానం వల్ల ఆరోగ్యానికి ఎటువంటి హాని కలగదు అని భావిస్తారు. కానీ ఈ రెండింటిని కలిపి ఒకే సమయంలో చేయడం వల్ల ఆరోగ్యానికి రెట్టింపు నష్టం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. వీటిని కలిపి చేయడం వల్ల అనారోగ్య సమస్యలు మాత్రమే కాదు. మనిషి వినాశనానికి కూడా దారి తీస్తాయని వారు హెచ్చరిస్తున్నారు.

### జీర్ణ వ్యవస్థకు..

మద్యపానం, ధూమపానం కలిపి చేయడం సరదాగా బాగున్నప్పటికీ వీటిని ఒకేసారి చేయడం వల్ల శరీరం తీవ్ర ఒత్తిడికి గురి అవుతుంది. మద్యం శరీర డీహైడ్రేషన్‌కు దారి తీస్తుంది, సరైన నిర్ణయాలు తీసుకునే స్థామర్యం తగ్గేలా చేస్తుంది. ధూమపానం వల్ల ఏకకాలంలో శ్వాసకోశ వ్యవస్థపై దాడి జరుగుతుంది. శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. ఇక ఈ రెండు కలిసినప్పుడు జీర్ణవ్యవస్థకు చికాకు కలుగుతుంది. దీని వల్ల అసౌకర్యం, గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు తలెత్తుతాయి. సమన్వయ లోపం వంటి తక్షణ



ప్రభావాలను కూడా అనుభవిస్తారు. ఇవి మిమ్మల్ని మాత్రమే కాకుండా మీ చుట్టూ ఉండే వారిని కూడా ప్రమాదంలో పడేలా చేస్తాయి. ధూమపానం, మద్యపానం విడివిడిగా శరీరంలో ముఖ్యమైన అవయవాలను దెబ్బతీస్తాయి.

### లివర్ ఆరోగ్యానికి..

ధూమపానం ఊపిరితిత్తులను దెబ్బతీస్తే, మద్యపానం కాలేయ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఇవి రెండు కలిసి గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. శరీరంలో అవయవాలన్నీ ఇబ్బందులకు గురి అవుతాయి. రక్తపోటు పెరుగుతుంది. గుండెపై అధిక ఒత్తిడి పడుతుంది. కాలక్రమేణా ఇది శరీర రోగనిరోధక వ్యవస్థను దెబ్బతీస్తుంది. తరచూ ఇన్ఫెక్షన్ ల బారిన పడాల్సి వస్తుంది. పునరుత్పత్తి ఆరోగ్యం దెబ్బతింటుంది. సంతానోత్పత్తి తగ్గడంతోపాటు లైంగిక సామర్థ్యం తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. ధూమపానం, మద్యపానం కలిపి చేయడం వల్ల ఊపిరితిత్తులు, కాలేయం, గొంతు, రొమ్ము క్యాన్సర్ వంటి ప్రాణాంతక సమస్యల బారిన పడాల్సి వస్తుంది. దీర్ఘకాలిక మద్యపానం వల్ల కాలేయ సిర్రోసిస్ వంటి సమస్యలు తలెత్తుతాయి. దీర్ఘకాలిక ధూమపానం వల్ల బ్రోన్కైటిస్, ఎంఫిసెమా, గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

### గర్భిణీలకు..

ఈ రెండింటిని దీర్ఘకాలం పాటు కలిపి చేయడం వల్ల ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది. ఇక గర్భిణీ స్త్రీలు, యువకులు, మధుమేహం ఉన్న వారు, శ్వాసకోశ సమస్యలతో బాధపడే వారికి ఇవి మరింత హానిని కలిగిస్తాయి. గర్భిణీ స్త్రీలల్లో పుట్టుకతో వచ్చే సమస్యలు, శిశువు అభివృద్ధి సరిగ్గా లేకపోవడం వంటి సమస్యలు వస్తాయి. యువకులు చిన్న వయసులోనే వీటిని అలవాటు చేసుకోవడం వల్ల వ్యసనంగా మారడంతో పాటు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాగే మధుమేహం, శ్వాస సమస్యలు, రక్తపోటు వంటి సమస్యలతో బాధపడే వారు మద్యాన్ని, పొగాకును కలపడం వల్ల ఆయా లక్షణాలు మరింత తీవ్రతరం అవ్వడంతో పాటు చికిత్స కూడా కష్టతరం అవుతుంది. కనుక మద్యపానం, ధూమపానం రెండు కూడా ఆరోగ్యానికి హానికరమే అయినప్పటికీ వీటిని కలిపి చేయడం మానుకోవడం మంచిదని వైద్యులు సలహా ఇస్తున్నారు.

# బీర్ లేదా విస్కీ.. రెండింటిలో దేన్ని తీసుకోవాలి..?

**• ఎంత మోతాదులో తీసుకుంటే లాభం కలుగుతుంది..?**

ఆల్కహాల్ విషయానికి వస్తే బీర్, జిన్, వోడ్కా నుండి విస్కీ, రమ్ వరకు చాలా మందికి ఇవి అన్నీ తెలిసే ఉంటుంది. మితంగా ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మన శరీరానికి కూడా మేలు కలుగుతుందని నిపుణులు కూడా చెబుతూ ఉంటారు. మితంగా ఆల్కహాల్ తీసుకోవడం మంచిదే అయినప్పటికి బీర్, విస్కీలలో ఏది మంచిది, ఏది ఆరోగ్యకరమైనదో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఆల్కాహాలిక్ పానీయాల విషయానికి వస్తే బీర్, విస్కీ రెండు కూడా ప్రజాదరణ పొందినవే. అయితే వాటిలో ఉండే క్యాలరీలు, ఆల్కహాల్ కంటెంట్, పోషకవిలువలు, దీర్ఘకాలిక ప్రభావాలు వాటి మధ్య వ్యత్యాసాన్ని సృష్టిస్తాయి. సాధారణంగా బీర్ లో 4 నుండి 6 శాతం ఆల్కహాల్ ఉంటుంది. ఆల్కహాల్ తక్కువగా ఉన్న కారణంగా దీని వినియోగం ఎక్కువగా ఉంటుంది. విస్కీలో 40 శాతం కంటే ఎక్కువగా ఆల్కహాల్ ఉంటుంది. దీనిని కొద్దిగా తీసుకున్నా కూడా ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

### బీర్ లో అయితే..

ఆల్కహాల్ కంటెంట్ ఎలా ఉన్నప్పటికీ వీటిని మితంగా తీసుకోవడం అవసరం. బీర్ ఎక్కువగా తీసుకోవడం వల్ల మన శరీరంలోకి ఆల్కహాల్ ఎక్కువగా వెళ్తుంది కనుక వీటిని మితంగా తీసుకోవడం మంచిది. అలాగే బీర్ లో కార్బొహైడ్రేట్స్, క్యాలరీలు అధికంగా ఉంటాయి. బీర్ లో దాదాపు 150 నుండి 200 క్యాలరీలు ఉంటాయి. విస్కీలో కార్బొహైడ్రేట్స్, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. 60ఎంఎల్ పెగ్‌లో దాదాపు 70 క్యాలరీలు ఉంటాయి.



బీర్ ను తీసుకోవడం వల్ల శరీర బరువు పెరుగుతుంది. కనుక బీర్ ను కూడా మితంగా తీసుకోవడం అవసరం. ఇక గుండె ఆరోగ్యం విషయానికి వస్తే రెండు కూడా ప్రయోజనాలను అందిస్తాయని చెప్పవచ్చు. అధ్యయనాల ప్రకారం బీర్ లో పాలీఫినాల్స్, బి విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మంచి కొలెస్ట్రాల్ ను పెంచడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి.

### విస్కీ అయితే..

విస్కీలో ఎల్లాజిక్ యాసిడ్ ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో దోహదపడుతుంది. అయితే విస్కీలో అధిక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి కనుక బీర్ కంటే విస్కీ గుండె ఆరోగ్యానికి మరింత మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అదే విధంగా కాలేయ ఆరోగ్యం విషయానికి వస్తే అధికంగా తీసుకోవడం వల్ల ఇవి రెండు కూడా కాలేయ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. బీర్ ఎక్కువగా తాగడం వల్ల ఆల్కహాల్ ఎక్కువగా శరీరంలోకి వెళ్లి కాలేయంపై ఒత్తిడిని కలిగిస్తుంది. విస్కీ బలంగా ఉన్నప్పటికీ దీనిని తక్కువగా తాగుతారు కనుక ఆల్కహాల్ ఎక్స్‌పోజర్ ను తగ్గిస్తుంది. బీర్ ను ఎక్కువగా తీసుకోవడం కంటే విస్కీని తక్కువగా తీసుకోవడం వల్ల కాలేయానికి ఎక్కువగా హాని కలగకుండా ఉంటుంది.

### దేన్ని తీసుకోవాలి..?

జీర్ణక్రియ, పేగు ఆరోగ్యానికి వస్తే బీర్ లో ప్రోబయోటిక్స్, ఫైబర్ వంటి పోషకాలు ఉంటాయి. పేగు ఆరోగ్యానికి తోడ్పడతాయి. అయితే బీర్ ను తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయి. విస్కీలో గ్లూటెన్ ఉండదు. దీనిని తీసుకోవడం వల్ల కొందరిలో జీర్ణక్రియ సులభతరం అవుతుంది. ఇక దేనిని తీసుకోవాలి అనే విషయానికి వస్తే బరువు పెరగకూడదు అనుకునే వారు విస్కీని ఎంచుకోవడం మంచిది. గుండె ఆరోగ్యానికి రెండు కూడా ఎంతో కొంత మేలు చేస్తాయి. అయితే కాలేయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రెండింటిని మితంగా తీసుకోవడం మంచిది. బీర్, విస్కీ రెండు కూడా మన శరీరానికి లాభాన్ని , నష్టాన్ని కలిగిస్తాయి. ఆల్కహాల్ కంటెంట్ ఉన్న ఏ పానీయాన్ని అయినా మితంగా తీసుకోవాలని నిపుణులు తెలియజేస్తున్నారు.

# ఈ అలవాట్లు మీకు ఉన్నాయా..?

**• అయితే డయాబెటిస్ కచ్చితంగా వస్తుంది..!**

మనల్ని వేధించే దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల్లో టైప్ 2 డయాబెటిస్ కూడా ఒకటి. చాలా మంది షుగర్ వ్యాధే కదా అని తేలికగా తీసుకుంటారు. దాని తీవ్రత, ప్రమాదం గురించి చాలా మందికి తెలియదు. డయాబెటిస్ వ్యాధి మొత్తం శరీర ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణం కంటే ఎక్కువగా ఉన్నప్పుడు టైప్ 2 డయాబెటిస్ అభివృద్ధి చెందుతుంది. మన శరీరంలో ఈ టైప్ 2 డయాబెటిస్ చాలా నిశ్శబ్దంగా అభివృద్ధి చెందుతుంది. వయసు పైబడడం, శరీర బరువు, వంశపారపర్యత, శారీరక వ్యాయామం లేకపోవడం, ఎక్కువ సమయం కదలకుండా కూర్చోవడం వల్ల ఇలా అనేక అంశాలు దీనిని ప్రభావితం చేస్తాయి. అంతేకాకుండా అధిక బరువు, అధిక కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు వంటి సమస్యల కారణంగా కూడా టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మనం తేలికగా తీసుకునే చాలా అంశాలు డయాబెటిస్ కు కారణమవుతాయి. మన జీవనశైలి, మన అలవాట్లు డయాబెటిస్ ను ఏ విధంగా ప్రభావితం చేస్తాయో అలాగే దీనిని నివారించడానికి మనం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి.. ఇప్పుడు తెలుసుకుందాం.

### గంటల తరబడి కూర్చుని ఉండడం..


శరీరాన్ని కదలించకుండా ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల ఇన్సులిన్ నిరోధకత పెరిగే అవకాశం ఉంది. దీంతో శరీరం ఇన్సులిన్ ను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం కష్టతరమవుతుంది. కాలక్రమేణా శరీరం ఇన్సులిన్ కు సున్నితంగా మారుతుంది. క్లోమం ఎక్కువ ఇన్సులిన్ ను తయారు చేయాల్సి వస్తుంది. చివరికి ఇది ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. కాలక్రమేణా ఇది టైప్ 2 డయాబెటిస్ అభివృద్ధికి దారి తీస్తుంది. మనం అధిక క్యాలరీలు తీసుకోవడం వల్ల



శరీర బరువు పెరుగుతుంది. ముఖ్యంగా పొట్ట, నడుము చుట్టూ కొవ్వు ఎక్కువగా పేరుకుపోతుంది. ఇది క్రమంగా అధిక బరువు, అధిక కొలెస్ట్రాల్, డయాబెటిస్ వంటి సమస్యలకు దారి తీస్తుంది. దీర్ఘకాలిక బరువు తగ్గించే లక్ష్యాలను కూడా ఆలస్యం చేస్తుంది. శరీర కూర్పును మరింత దిగజార్చడంతో పాటు డయాబెటిస్ ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ఇక డయాబెటిస్, ప్రీ డయాబెటిస్ గుండె సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. వ్యాయామం చేసినప్పటికీ ఎక్కువ సమయం కూర్చోవడం వల్ల శరీర కొవ్వులు రక్తంలో గ్లూకోజ్ ను ప్రాసెస్ చేయకుండా అంతరాయం కలిగిస్తుంది. దీంతో శరీరం ఇన్సులిన్ ను తక్కువగా ఉపయోగిస్తుంది.

### ఆహారం..

ఎక్కువ సమయం పాటు కూర్చోకుండా ప్రతి అరగంటకు ఒకసారి కదులుతూ ఉండాలి. అలాగే డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉన్నవారు రోజూ అరగంట చొప్పున నడవడం వల్ల డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. ఇలా నడవడం వల్ల శరీర బరువు 5 నుండి 7 శాతం తగ్గుతుంది. ఫలితంగా డయాబెటిస్ వచ్చే ప్రమాదం 58 శాతం వరకు తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. అలాగే వారానికి రెండు సార్లు బరువైన వ్యాయామాలు చేయాలి. బరువైన వ్యాయామాలు చేయడం వల్ల రక్తంలో చక్కెర నియంత్రణ పెరుగుతుంది. లిపిడ్ ప్రొఫైల్స్ మెరుగుపడతాయి. అలాగే పొట్ట చుట్టూ ఉండే అధిక కొవ్వును తగ్గించే ప్రయత్నం చేయాలి. ఇక వ్యాయామం చేయడంతో పాటు సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలి. ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలు, లీన్ ప్రోటీన్లను, కూరగాయలు, పండ్లు వంటి వాటిని తీసుకోవాలి.



మన శరీరానికి జామ, అవకాడో రెండు కూడా ఎంతో మేలు చేస్తాయి. అలాగే ఇవి ఎన్నో పోషకాలను కలిగి ఉంటాయి. ఇవి రెండు కూడా వేరు వేరు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. జామకాయలలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి వంటి పోషకాలతో పాటు తక్కువ క్యాలరీలు ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, బరువు తగ్గడంలో ఇలా అనేక రకాలుగా జామకాయలు మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి.
అలాగే అవకాడో కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీనిలో ఆరోగ్యకరమైన కొవ్వులతో పాటు పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ ఇ వంటి పోషకాలు ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో అనేక రకాలుగా అవకాడో మనకు సహాయపడుతుంది. ఇవి రెండు కూడా మన ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికి బరువు తగ్గడంలో, చర్మ ఆరోగ్యాన్ని పెంపొందించడంలో, శరీర ఆరోగ్యానికి ఏది మేలు చేస్తుంది

## అమ్మా నీ ఆశీర్వాదమే నా బలం

**తల్లి అంజనాదేవి పుట్టినరోజు చిరు పోస్ట్**



పదవులు, ఖ్యాతి, పేరు ఎంత ఉన్నా.. తల్లి ముందు మాత్రం ప్రతి కొడుకు చిన్నవాడే. అదే విషయాన్ని మరోసారి నిరూపించారు మెగాస్టార్ చిరంజీవి. కోట్లాది మంది అభిమానులకు ఆయన లెజెండ్ అయినా, తన తల్లి అంజనా దేవి ముందు మాత్రం ఒక సాధారణ కుమారుడిగా మారిపోతారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా చిరంజీవి చేసిన భావోద్వేగ పోస్ట్ ఇప్పుడు అభిమానులను హత్తుకుంటోంది. జనవరి 29 అంజనా దేవి పుట్టినరోజు కావడంతో, చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. 'అమ్మా.. నీ ఆశీర్వాదమే నా బలం. పుట్టినరోజు శు భాకాంక్షలు' అంటూ ఎక్స్ లో ఓ ఎమోషనల్ మెసేజ్‌ను పంచుకున్నారు. ఈ సందేశంతో పాటు ఒక ప్రత్యేక వీడియోను కూడా అభిమానులతో షేర్ చేశారు. ఆ వీడియోలో మెగా కుటుంబ సభ్యులందరితో కలిసి అంజనా దేవి గడిపిన అరుదైన క్షణాలు, కుటుంబ వేడుకల ఫోటోలు, మధురమైన జ్ఞాపకాలు కనిపిస్తున్నాయి. ఈ విజువల్స్ అభిమానులను మాత్రమే కాదు, సామాన్య ప్రేక్షకులను కూడా భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. వీడియో విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగా అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తూ అంజనమ్మకు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేస్తున్నారు. చిరంజీవి తన తల్లిపై ఉన్న ప్రేమను ఎప్పుడూ దాచుకోరు. ప్రతి ఏడాది ఆమె పుట్టినరోజు, మదర్స్ డే వంటి సందర్భాల్లో తప్పకుండా ఆమెను గుర్తు చేసుకుంటారు. షూటింగ్‌లు, రాజకీయ కార్యక్రమాలు, ఇతర బాధ్యతలతో ఎంత బిజీగా ఉన్నా.. తల్లితో సమయం గడపడానికి చిరు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని సన్నిహితులు చెబుతుంటారు. కుటుంబ విలువలు, క్రమశిక్షణ, ఓర్పు, సహనం వంటి గుణాలు తన తల్లి నుంచే నేర్చుకున్నానని చిరంజీవి పలు సందర్భాల్లో వెల్లడించారు. మెగా కుటుంబానికి అంజనా దేవి ఒక అండగా, ధైర్యంగా ఉంటారని చిరు ఎప్పుడూ చెబుతుంటారు. గత ఏడాది కూడా ఆమె పుట్టినరోజును కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు.

## భారత పర్యటనకు బంగ్లాదేశ్ గ్రీన్ సిగ్నల్!

'ఆకు వచ్చి ముల్లు మీద పడ్డా, ముల్లు వచ్చి ఆకు మీద పడ్డా చిరిగేది ఆకే' ... ఓ బలహీనుడు తనకు తానుగా బలవంతునితో తలపడినా.. బలవంతుడే వచ్చి బలహీనుడితో పోటీపడినా జరిగే నష్టం బలహీనుడికేనని చెప్పేందుకు ఈ సామెతను ఉపయోగిస్తారు. ప్రస్తుతం ఈ సామెత బంగ్లాదేశ్ ప్రభుత్వానికి సరిగ్గా సరిపోతుంది. పాకిస్థాన్ మాటల పట్టుకోని భారత్‌తో కయ్యానికి కాలు దువ్విన బంగ్లాదేశ్‌కు అసలు తత్వం బోధపడింది. భారత్‌లో తమ ఆటగాళ్లకు భద్రత పొంచి ఉందని టీ20 ప్రపంచకప్ నుంచి తప్పుకున్న బంగ్లాదేశ్.. ఇప్పుడు యూటర్న్ తీసుకుంది. క్రికెట్ టీమ్‌ను భారత్‌కు పంపించేందుకు నిరాకరించిన బంగ్లా ప్రభుత్వం.. తమ షూటింగ్ జట్టుకు మాత్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫిబ్రవరి 2 నుంచి న్యూఢిల్లీ వేదికగా ప్రారంభం కానున్న ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు ఇద్దరు సభ్యులతో కూడిన బంగ్లా షూటింగ్ బృందానికి ఆ దేశ ప్రభుత్వం అనమతిచ్చింది. ప్రస్తుతం ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమైంది. ఫిబ్రవరి భారత్, శ్రీలంక వేదికగా జరగనున్న టీ20 ప్రపంచకప్ 2026 నుంచి బంగ్లాదేశ్ తప్పుకున్న సంగతి తెలిసిందే. తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని బంగ్లా క్రికెట్ బోర్డు చేసిన విజ్ఞప్తిని ఐసీసీ తోసిపుచ్చింది. భారత్‌లో బంగ్లా ఆటగాళ్లకు వచ్చే భద్రతా సమస్య ఏం లేదని స్పష్టం చేసింది. దాంతో బంగ్లాదేశ్ టోర్నీ నుంచి తప్పుకోగా.. ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్‌కు ఐసీసీ అవకాశం కల్పించింది.క్రికెట్ జట్టు విషయంలో కఠినంగా వ్యవహరించిన బంగ్లా ప్రభుత్వం.. షూటర్ల విషయంలో మాత్రం మెత్తబడింది. ఈ వ్యవహారంపై బంగ్లాదేశ్ స్పోర్ట్స్ సెక్రటరీ మెహబూబ్ ఉల్ ఆలం మాట్లాడుతూ.. షూటింగ్ టీమ్‌లో ఒక్క షూటర్, కోచ్ మాత్రమే ఉన్నారని, వారి భద్రతకు ముప్పులేదని భావించే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. షూటింగ్ ఇండోర్ గేమ్ కావడంతో ప్రేక్షకుల సంఖ్య పరిమితంగా ఉంటుందని చెప్పారు. భారత్ నుంచి పూర్తి భద్రతా హామీ కూడా లభించిందని పేర్కొన్నారు.ఐపీఎల్ 2026 సీజన్ వేలంలో కొనుగోలు చేసిన బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్‌ను విడుదల చేయాలని కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టును బీసీసీఐ ఆదేశించింది. దాంతో కేకేఆర్ అతన్ని రిలీజ్ చేసింది. ఇది బంగ్లా ప్రభుత్వానికి ఆగ్రహం తెప్పించింది. ముస్తాఫిజుర్ వంటి స్టార్ ప్లేయర్‌కే రక్షణ లేనప్పుడు, మొత్తం జట్టును ఎలా పంపుతామని బంగ్లా సాకుగా చూపింది. కానీ ఐసీసీ, భారత్ భద్రత విషయంపై హామీ ఇచ్చినా.. పాకిస్థాన్ మాటలు పట్టుకోని వినలేదు. నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (చీ=ూ×) సెక్రటరీ జనరల్ పవన్ సింగ్ మాట్లాడుతూ, బంగ్లా షూటర్ల రాకపై తమకెలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. విదేశీ, క్రీడల మంత్రిత్వ శాఖల నుంచి అవసరమైన అన్ని అనుమతులు ఇప్పటికే లభించాయని, బంగ్లా బృందం జనవరి 31న ఢిల్లీకి చేరుకుంటుందని ఆయన ధృవీకరించారు..

# ఇషాన్ కిషన్ రీఎంట్రీ ఇవ్వనున్నాడా?

**తిరువనంతపురం వేదికగా ఆఖరి టీ20**



న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో హ్యాట్రిక్ విజయాలతో జోరు కనబర్చిన టీమిండియాకు ఊహించని పరాజయం ఎదురైంది. వైజాగ్ వేదికగా జరిగిన నాలుగో టీ20లో సమష్టిగా రాణించిన న్యూజిలాండ్ 50 పరుగుల తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. ఈ ఓటమితో టీమిండియా బలహీనతలు బయటపడ్డాయి. ఇరు జట్ల మధ్య ఆఖరి టీ20 తిరువనంతపురం వేదికగా శనివారం జరగనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ ముందు టీమిండియా ఆడుతున్న ఆఖరి మ్యాచ్ ఇదే కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సిరీస్‌లో దారుణంగా విఫలమైన సంజూ శాంసన్ తన హోమ్ టౌన్‌లో చెలరేగి ఫామ్ అందుకుంటాడా? లేక వైఫల్యాన్ని కొనసాగిస్తాడా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.ఆఖరి టీ20లోనూ శ్రేయస్ అయ్యర్‌కు నిరాశే ఎదురు కానుంది. టీ20 ప్రపంచకప్ జట్టులో భాగంగా ఉన్న ఆటగాళ్లందర్నీ ఆడించాలనే ఉద్దేశంతోనే ఇతర ఆటగాళ్లకు అవకాశం ఇవ్వడం లేదని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ఈ క్రమంలోనే అయ్యర్ మరోసారి బెంచ్‌కే పరిమితం కానున్నాడు. నాలుగో టీ20కి దూరమైన ఇషాన్ కిషన్ రీఎంట్రీ ఇవ్వనున్నాడు.వరుసగా రెండు మ్యాచ్‌లు ఆడిన జస్‌ప్రీత్ బుమ్రాకు వర్క్‌లోడ్‌మేనేజ్‌మెంట్‌లో భాగంగా విశ్రాంతి ఇవ్వవచ్చు. ఒకవేళ అతన్ని కొనసాగించాలనుకుంటే హర్షిత్ రాణాపై వేటు పడుతుంది. నాలుగో టీ20లో రాణా ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. మరోసారి ఎక్స్‌ట్రా బౌలర్‌తో ఆడాలనుకుంటే మాత్రం ముగ్గురు పేసర్లు బరిలోకి దిగుతారు.వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడిన కుల్దీప్ యాదవ్‌కు ఆఖరి టీ20 నుంచి విశ్రాంతి కల్పించవచ్చు. అక్షర్ పటేల్ గాయంతో దూరమవడంతో జట్టులోకి వచ్చిన కుల్దీప్ యాదవ్ వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడాడు. గత రెండు మ్యాచ్‌లకు దూరంగా ఉన్న వరుణ్ చక్రవర్తి.. కుల్దీప్ యాదవ్ స్థానంలో బరిలోకి దిగుతాడు. రవి బిష్ణోయ్‌ను తప్పించాలనుకుంటే కుల్దీప్ యాదవ్ జట్టులో కొనసాగుతాడు. ఆఖరి మ్యాచ్‌కు కూడా అక్షర్ పటేల్ దూరం కానున్నాడు.రుసగా నాలుగు టీ20ల్లో విఫలమైన సంజూ శాంసన్‌కు తన హోమ్ గ్రౌండ్‌లో ఆఖరి అవకాశం ఇవ్వనున్నారు. ఈ మ్యాచ్‌లో రాణించకపోతే సంజూ శాంసన్ తుది జట్టులో చోటు కోల్పోవడం ఖాయం. మిగతా బ్యాటింగ్ కాంబినేషన్‌లో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం లేదు. సంజూకు జతగా అభిషేక్ శర్మ ఆడనుండగా.. ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్, రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే మిడిలార్డర్‌లో ఆడనున్నారు. హార్దిక్ పాండ్యా బ్యాట్ ఝులిపించాల్సిన అవసరం ఉంది.

# హైప్ క్రియేట్ చేసినా.. ప్రేక్షకులు ఆదరిస్తారా అన్నదే ముఖ్యం

**సినిమాల తీరుపై నటుడు విజయ్ సేతుపతి కామెంట్స్**

తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ యాక్టర్ విజయ్ సేతుపతి. ప్రస్తుతం అరవింద్ స్వామితో కలిసి గాంధీ టాక్స్ సినిమాలో నటిస్తున్నాడు. సాదాసీదా నటనతో ప్రేక్షకులను కట్టిపడేయడం ఈ టాలెంటెడ్ నటుడి స్పెషాలిటీ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు మక్కళ్ సెల్వన్. ఈ రోజుల్లో చాలా మంది యాక్టర్లు, డైరెక్టర్లు తమ సినిమాలు ప్రేక్షకులను ఆకర్షించేందుకు హైప్ క్రియేట్ చేసేందుకు ఏదో ఒక విషయాన్ని హైలెట్ చేయాలని ప్రయత్నిస్తుంటారని తెలిసిందే. విజయ్ సేతుపతి తన అప్‌కమింగ్ మూకీ సినిమా 'గాంధీ టాక్స్' గురించి మాట్లాడాడు.. డైలాగ్స్ లేకుండా ఎమోషన్స్‌తో ప్రేక్షకులతో దగ్గరయ్యేందుకు రెడీ అవుతున్నారు విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి. ప్రేక్షకులకు వినోదం కోసం థియేటర్లకు వస్తారు కాబట్టి ఫిల్మ్‌మేకర్స్ ప్రేక్షకులు అర్థం చేసుకోలేని విధంగా సినిమా తీయొద్దని సూచించాడు



విజయ్ సేతుపతి. ఓ వైపు ప్రయోగాలకు వెల్ కమ్

చెబుతూనే.. మరోవైపు ప్రేక్షకులు ప్రత్యేకించి డబ్బులు చెల్లించి సినిమా చూసేందుకు వస్తున్నప్పుడు వారికి ఖర్చు భారమనిపించేలా సినిమా ఉండకూడదని అన్నాడు విజయ్ సేతుపతి. గాంధీ టాక్స్ స్పెషల్ సినిమా ఏం కాదు.. కానీ సరికొత్త సినిమా చూసిన అనుభూతిని మాత్రం తప్పకుండా ఇస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. సినిమా సంప్రదాయ ఫార్మాట్ ను ఫాలో అవకపోవడంతో గాంధీ టాక్స్ చిత్రాన్ని ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో టీం మెంబర్స్ అంతా మొదట ఆందోళన చెందారని.. అయితే దగ్గరి స్నేహితులకు స్పెషల్ స్క్రీనింగ్ వేసిన తర్వాత పాజిటివ్ స్పందన వచ్చిందని.. దాంతో సినిమాపై నమ్మంక పెరిగిందన్నాడు విజయ్ సేతుపతి. అయితే వారిచ్చిన ఫీడ్ బ్యాక్ సినిమా మార్కెట్ కోసం ఉపయోగపడదని కూడా చెప్పాడు. టీం అంతా ముందుగా ఈ చిత్రాన్ని సూపర్ హిట్ అవుతుందని ఆశలు పెట్టుకున్నారు. కానీ వారిప్పుడు సినిమా హిట్టవ్వాలని కోరుకుంటున్నారని చెప్పుకొచ్చాడు.

# ఒప్పుకోకుంటే లేచి పోదామనుకున్నం

**పెళ్లి వార్తలపై షికింగ్ విషయాలు చెప్పిన కీర్తి సురేశ్**

'మహానటి' కీర్తి సురేష్ తన చిన్ననాటి స్నేహితుడు, లాంగ్ టైమ్ బాయ్‌ఫ్రెండ్ ఆంటోనీ తట్టిల్‌ను ప్రేమ వివాహం చేసుకుని అభిమానులను సర్ప్రైజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా తన ప్రేమ, పెళ్లికి సంబంధించిన కొన్ని షాకింగ్ విషయాలను కీర్తి సురేష్ తాజాగా పంచుకుంది. తాము 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నామని, ఒకానొక దశలో తమ పెళ్లికి పెద్దలు అంగీకరించకపోతే 'లేచిపోయి' పెళ్లి చేసుకోవాలని కూడా నిర్ణయించుకున్నట్లు ఆమె వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచింది. తమ పెళ్లి ఇంత వైభవంగా, అందరి సమక్షంలో జరుగుతుందని



తాము అస్సలు ఊహించలేదని, కానీ చివరికి పెద్దల అంగీకారంతో గోవాలో కుటుంబ సభ్యుల మధ్య తమ వివాహం వేడుకగా జరిగిందని కీర్తి పేర్కొంది. పెళ్లి సమయంలో జరిగిన భావోద్వేగ క్షణాలను గుర్తు చేసుకుంటూ, ఎప్పుడూ చాలా ధైర్యంగా, దృఢంగా ఉండే ఆంటోనీ తాళి కట్టే సమయంలో తొలిసారి ఎమోషనల్ అయ్యాడని ఆమె తెలిపింది. ఆయన కళ్లలో నీళ్లు చూడటంతో తాను కూడా భావోద్వేగానికి లోనయ్యానని, 15 ఏళ్ల నిరీక్షణ కేవలం 30 సెకన్ల మంగళసూత్ర ధారణతో ఒక అందమైన బంధంగా మారిందని కీర్తి ఆనందం వ్యక్తం చేసింది. ఆ క్షణం ఒక కల నిజమైనట్లు అనిపించిందని, ఆ ఆనందంలో కన్నీళ్లు ఆగలేదని ఆమె చెప్పుకొచ్చింది. ప్రస్తుతం కీర్తి సురేష్ తన వైవాహిక జీవితాన్ని ఎంజాయ్ చేస్తూనే, వరుస సినిమాలతో కెరీర్ పరంగా కూడా దూసుకుపోతోంది.

## యుఫోరియాతో విజయం సాధిస్తా: గుణశేఖర్

కొన్ని సంవత్సరాలు సినిమాలకు దూరంగా విలువైన సమయాన్ని వృథా చేశానని దర్శకుడు గుణశేఖర్ చెప్పారు. కానీ, ఇప్పుడు పూర్తిగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఇకపై ఎలాంటి విరామం లేకుండా నిరంతరం సినిమాలు చేస్తానని, బలమైన కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకురావడమే తన లక్ష్యమని వెల్లడించారు. ప్రస్తుతం ఆయన యుఫోరియా సినిమాతో ముందుకు వచ్చారు. ప్రేమ కథలనైనా, దేశభక్తి చిత్రాలైనా, చారిత్రక సినిమాలనైనా తనదైన శైలిలో తెరకెక్కించగల దర్శకుడు గుణశేఖర్. ఇప్పుడాయన 'యుఫోరియా'తో పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఈ సినిమా ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన కెరీర్ గురించి మాట్లాడారు. కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేదని 'యుఫోరియా'తో హిట్‌ను సొంతం చేసుకుంటానన్న నమ్మకం ఉందన్నారు. గతంతో పోలిస్తే తన అనుభవం, ఆలోచనా విధానం ఇప్పుడు మరింత ఉన్నతస్థాయికి చేరాయన్నారు. రాబోయే ప్రాజెక్టులు మరింత ప్రత్యేకంగా ఉంటాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. 1992లో ఇండస్ట్రీకి వచ్చిన గుణశేఖర్ వరుస సినిమాలతో అలరించారు. 2015లో 'రుద్రమదేవి' తర్వాత 8 సంవత్సరాలు విరామం




తీసుకున్నారు. తర్వాత 2023లో సమంతతో 'శాకుంతలం' తీశారు. అది కూడా అనుకున్నస్థాయిలో విజయం సాధించలేదు. ఇప్పుడు మూడేళ్ల తర్వాత 'యుఫోరియా' అనే కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను పలకరించనున్నారు. నేటి యువతకు, కుటుంబ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే వైవిధ్యమైన కథతో రూపొందిన చిత్రమిదని ఆయన తెలిపారు. భూమిక, సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి ప్రధాన పాత్రలు పోషించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609